18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 21 అక్టోబర్ 2024 | పేజీలు 13

## అభివృద్ధి పనులకు అడ్డువస్తే..
# ఊరుకునేది లేదు

### వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

- అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరులో పల్లె పండుగ కార్యక్రమం
- ప్రకాష్ రెడ్డి జానెడు రోడ్డు వేకపోయినా.. మాటలు మాత్రం కోటలు దాటుతాయి
- ఎవరు ఉంటే అభివృద్ధి జరుగుతుందో వైసిపి నాయకులే ఆలోచించుకోవాలి



రాప్తాడు, మేజర్ న్యూస్ : అభివృద్ధి కోసం కలిసి వస్తే కలుపుకొని పోతామని... అదే అభివృద్ధికి అడ్డు తగిలితే ఊరుకునే ప్రసక్తే లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసిపి

మిగతా 2లో



## భారీ వర్షాలతో
# చేనేత పరిశ్రమ అతలాకుతలం

02

### మగ్గం గుంతల్లోకి నీరు చేరి నిలిచిపోయిన పనులు

- మరో వారం రోజులు తప్పని పనులకు ఆటంకం
- నేతన్నలకు కూలిపనులులేక విలవిల
- దాదాపు రూ.5కోట్లకు పైగా చేనేత పరిశ్రమకు తీరని నష్టం

నిత్యం రొక్కాడితేకానీ డొక్కాడని పరిస్థితి చేనేత పరిశ్రమలోని నేతన్నలది. ఒకప్పుడు కళకళలాడిన పరిశ్రమ రానురాను సీజనల్ పనులుగా మారిపోతోంది. అందుకు తోడు వర్షాలు కూడా వారి జీవన విధానానికి ప్రతిబంధకంగా మారుతోంది. ఈ వర్షం వల్ల జిల్లా వ్యాప్తంగా 40వేల నుంచి 50 వేల మంది ప్రత్యక్షం గా, పరోక్షంగా పనులు పూర్తిగా నష్టపోయి కుటుంబపోషణ గడవడం కష్టతరంగా మారుతోంది. రోజుకు రూ.500 చొప్పున కూలి సంపాదించే నేతన్నలు ఈ వర్షాకాలంలో దాదాపు రూ.2కోట్లకు పైగా నష్టపోగా ఉత్పత్తులులేక మాస్టర్ వీవర్స్ కూడా అంతే స్థాయి లో నష్టపోయే పరిస్థితి తలెత్తింది.

■ ధర్మవరం, మేజర్ న్యూస్

# పడకేసిన ప్రభుత్వ ఆసుపత్రి

- శిథిలావస్థలో ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్లు
- దినదిన గండంగా ఆసుపత్రి భవనం.
- తడిసిన కంప్యూటర్లు, విలువైన మందులు.
- పునాదులకే ఆగిపోయిన ఆసుపత్రి నిర్మాణం.
- భవనంపై పిచ్చి మొక్కలు మొలిచి, వేర్లు లోపలికి.






రొద్దం మేజర్ న్యూస్: రొద్దం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల రోజు కురుస్తున్న వానలకు పై కప్పు లీకేజీ అయి వర్షపు నీరు లోపలికి చేరి కంప్యూటర్లు, విలువైన మందులు తడుస్తున్నాయి. భవనం పై పిచ్చి మొక్కలు మొలచి వేర్లు లోపలికి దిగుతున్నాయి. వర్షం వచ్చినప్పుడల్లా ఆరోగ్య సిబ్బంది, రోగులు తడవాల్సిందే. ఇలా ఉంటే డాక్టర్లు, రోగులకు ఎలా సేవ చేస్తారు

మిగతా 3లో

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం- 2024
అసువులు బాపిన పోలీస్ అమరవీరులారా




సమాజసేవలో అనుక్షణం
పునీతులై వీరమరణం పొందిన
యోధాను యోధులారా..!
భరతమాత ముద్దుబిడ్డలారా..!
మీ శౌర్య పరాక్రమాలు ఆచంద్రతారార్కం.
మీ కీర్తి చంద్రికలు అజరామరం
మీ సాహసకృత్యం
పోలీసులందరికీ స్ఫూర్తిదాయకం
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన
అమరవీరులకు నిత్య నిరాజనం



శ్రీసత్యసాయి జిల్లా పోలీసుశాఖ మరియు పోలీసు సిబ్బంది



# చారిత్రాత్మక కట్టడానికి ఊపిరి

- స్థానికుల ప్రశంసలు అందుకున్న అనిల్ కుమార్
- తెలంగాణ టూరిజం మంత్రి చేతుల మీదుగా గ్లోబల్ అవార్డు

04

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం -2024




అసువులు బాసిన పోలీస్ అమరవీరులారా
సమాజ సేవలో అనుక్షణం పునీతులై వీరమరణం పొందిన యోధాను యోధులారా !
భరతమాత ముద్దుబిడ్డలరా! మీశౌర్య పరాక్రమాలు ఆచంద్రతారార్కం.
మీ కీర్తిచంద్రికలు అజరామం.
మీ సాహసకృత్యం పోలీసులందరికి స్ఫూర్తిదాయకం.
విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమర పోలీసులకు నిత్య నీరాజనం
అనంతపురము జిల్లా పోలీసు శాఖ మరియు పోలీసు సిబ్బంది



## గ్రామాల్లో పల్లె పండుగ...

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోటంక మర్తాడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలిపారు. సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీనివాసులు చల్ల నాగరాజ్ , గోరుకోటి వెంకటేష్, శేఖర ఏపీవో నాంచారమ్మ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాయంపల్లి గ్రామసభలో రసాభాస..

**బట్టబయలైన ఉపాధి పనుల అక్రమాలు ...**

**అధికారులను నిలదీసిన కూలీలు, గ్రామస్తులు.**




**ఉరవకొండ. మేజర్ న్యూస్ :** రాయంపల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా జరిగిన అవినీతి అక్రమాలు బట్టబయలయ్యాయి. దీంతో కూలీలతో పాటు గ్రామస్తులు ఉపాధి అధికారులు సిబ్బందిపై కన్నెర్ర చేశారు. గత అధికార వైకాపా నాయకులతో అంట కాగిన ఉపాధి సిబ్బంది, అధికారులు ఉపాధి హామీ పనుల పేరుతో లక్షలాది రూపాయలు దారి మళ్లించారని కూలీలు మండిపడ్డారు. అక్రమంగా దిగి మింగిన ప్రజాధనాన్ని రేపు జరిగే ప్రజా వేదికలో వారి చేత కక్కించాలని, అవినీతి అక్రమాలకు తెరతీసిన ఉపాధి సిబ్బంది, అధికారుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని రాయంపల్లి గ్రామంలో ఆదివారం ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామసభ నిర్వహించారు. డి ఆర్ సి మారుతి తనిఖీలు నిర్వహించిన ఉపాధి పనుల వివరాలను సభలో చదివి వినిపించగా అందులో విస్తూ పోయే నిజాలు బహిర్గతమయ్యాయి. గ్రామంలోని కొందరి కోటీశ్వరుల పేరుతో ఉపాధి బిల్లులు స్వాహా చేసినట్లు తేటతెల్లమైంది. హైదరాబాదు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో విలాస జీవితం గడిపే మరికొందరి కుటుంబాలను ఉపాధి కూలీలుగా మార్చిన ఉపాధి సిబ్బంది వారి పేరు మీద బిల్లులు కాజేసిన వైనంపై గ్రామస్తులు నెవ్వర పోయారు. ఎలాంటి పనులు చేయకుండా అంగన్వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ వాలంటీర్ల తో పాటు వారి కుటుంబాలు ఉపాధి పనులకు వెళ్లినట్టు మాయాజాలం సృష్టించి వారి పేరు మీద ఎలాంటి దాపరికం లేకుండా బిల్లులు నొక్కేశారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పారం పొండు పనులు జరగకుండానే గ్రామ పొలాల్లో రెండు నీటి కుంటల్లో పనులు జరిగినట్లు రికార్డులు నమోదు చేసి, గతంలో చేసిన పనులను చూపించి పెద్ద ఎత్తున నిధులు కాజేసినట్లు ఉపాధి కూలీలు వాపోయారు. డి ఆర్ సి మారుతి మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు గ్రామంలో 35 ఉపాధి పనులు జరగగా రూ 44 లక్షల 73 వేల 893 ల చొప్పున చెల్లింపులు జరిగినట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన వాస్తవాలను రేపు జరిగే ప్రజా వేదిక దృష్టికి తీసుకుపోతానని డి ఆర్ సి మారుతి గ్రామ సభకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది వంద్రప్ప, శ్రావణి, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్వే పూర్తి అయిన గ్రామాల్లో గ్రామసభలు

**సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్**

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని పలు గ్రామ రెవెన్యూ పరిధిలోని సమగ్ర భూ రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో మంగళవారం, బుధవారం గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు రీసెర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. 22వ తేదీ తిమ్మాపురం రెవెన్యూ గ్రామాలలో, మధ్యాహ్నం ఎం ఎం హల్లి గ్రామంలో, అలాగే 23 నా చోళ సముద్రం గ్రామమునందు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ విస్తీర్ణంలో వ్యత్యాసం, భూ స్వభావంలో తేడా పేర్లలో తప్పులు ఒప్పులు ఆన్లైన్లో అప్డేట్ కాకపోవడం గట్టు హద్దులు నిర్ణయమును ఏమైనా తేడాలు తదితర అభ్యంతరాలను గ్రామసభల్లో ప్రజల ద్వారా స్వీకరిస్తాం అన్నారు. అనంతరం గ్రామ సభలు నుండి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నవంబర్ 15 లోపల ప్రజల ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ అన్నారు.

## అభివృద్ధి పనులకు అడ్డువస్తే..

# ఊరుకునేది లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

నాయకులకు హెచ్చరించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అనంత పురం రూరల్ మండలంలోని ఆలమూరు గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. 20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లకు, 2లక్షలతో నిర్మించ తలపెట్టిన రచ్చకట్టకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ...గత వైసిపి హయాంలో జానెడు రోడ్డు కూడా వేకపోయినా.. ప్రకాష్ రెడ్డి మాటలు కోటలు దాటేవన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయరు.. ఇంకొకరు చేస్తే.. కమీషన్ల కోసం అడ్డుకుంటారని విమర్శలు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన కేవలం వంద రోజుల్లోనే ఆలమూరు గ్రామానికి 20 లక్షలతో రోడ్డు వేయిస్తున్నామని... ఇది ఆరంభం మాత్రమేనని.. కచ్చితంగా రానున్న రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని



ఆమె హామీ ఇచ్చారు. గ్రామంలో అర్హత ఉన్నవారికి పింఛన్లు ఇవ్వకుండా.. దర్జాగా బైకులు, కార్లలో తిరిగే వారికి వైసిపి హాయంలో పింఛన్లు వచ్చాయన్నారు. ఇలాంటి అనర్హులను కచ్చితంగా ఏరి వేసి అర్హులందరికీ పింఛన్లు ఇస్తామన్నారు. అలాగే అనంతపురం రూరల్ పరిధిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వడమే కాకుండా.. నాలుగు లక్షల రూపాయలతో ఇల్లు కూడా నిర్మించి ఇస్తామని ఆమె తెలిపారు. కొందరు వైసీపీ నాయకులు గ్రామంలో రోడ్డు వేస్తే అడ్డుకుంటామంటున్నారని.. అలాంటివారు ఒకటే ఆలోచించు కోవాలని ఆమె సూచించారు. మీ హయాంలో అభివృద్ధి జరిగిందా... లేక ఈ నాలుగు నెలల్లో అభివృద్ధి జరుగుతోందా అన్నది మీరే ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పరిటాల సునీత స్పష్టం చేశారు.

## భారీ వర్షాలతో

# చేనేత పరిశ్రమ అతలాకుతలం

▸▸ మొదటి పేజీ తరువాయి





**పరిశ్రమ అతలాకుతలం:**

బారీ వర్షాలు వచ్చాయంటే ప్రదానంగా చేనేత పరిశ్రమకు తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉంటుంది. ఈ వారం రోజుల్లోనే నేతన్నలకు పనులు లేక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సత్యసాయిజిల్లాలో దాదాపు 10వేలు మగ్గాలుం డగా కాలానుగుణంగా కరిగిపోయి ప్రస్తుతం 20వేల మగ్గాలకు తగ్గిపోయాలు . పరిస్థితి ఇలాగే కొనసాగితేమరిన్ని మగ్గాలు మూలనపడే పరిస్థితి కూడా లేకు పోలేదు. పట్టణానికి దిగువ ప్రాంతాలైన చంద్రాబునగర్, శాంతినగర్, సం జయ నగర్. జోగోనికుంట, పార్ధసారదినగర్, శివానగర్, కేశవనగర్ తదితరప్రాంతాలలో నివాసముండే నేతన్నలకు మరింత ఇక్కట్లకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతు ంది. పట్టణానికి దిగువ ప్రాంతాలైన చంద్రాబునగర్, శాంతినగర్, 150 జయ నగర్, జోగోనికుంట, పార్ధసారథినగర్, శివానగర్, కేశవనగర్ తదితరప్రాం తాలలో ఎక్కడ చూసినా మగ్గం గుంతల్లోకి నీరు చేరడం కానీ ఊట ఏర్పడటం జరుగుతుండటంతో మగ్గాలను పూర్తిగా వక్కన పెట్టేపరిస్థితి ఏర్పడింది. వారం రోజులుగా పనులు లేక చేనేత కార్మికులు పస్తులుండేపరిస్థితి ఏర్పడుతుండగా మరోసారి వర్షపు సూచన ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండ టంతో ఇంకెన్నాళ్లీ ఈ కష్టం అంటూ పలువురు నేతన్నలు ఆందోళన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంటోంది.

**గతంలో ఇచ్చిన పథకాన్ని పునరుద్ధరించాలి**

కార్మికసంఘాలు వర్షాకాలాన్ని దృ ష్టిలో పెట్టుకుని 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆగస్టు నుంచి నవంబరు వరకు దాదాపు 4నెలలు పాటు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్కో కుటుంబానికి రూ.4వేలతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే పరిస్థితి ఉండేది. వైసీపీ అధికారంలోకి రాగానే ఆ పథకానికి మంగళం పలికి నేతన్నల పొట్టకొ డుతూ వచ్చారని కార్మికసంఘాలు పేర్కొన్నాయి. తిరిగి మళ్లీ టీడీపీ ప్రభుత్వం రాకతో చేనేతలకు ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆదుకుంటారని ప్రతి కార్మికుల్లో నెలకొంది



**వారంపాటు ఉపాధి కోల్పోయాం:- రంగం బాలక్రిష్ణ, చేనేత కార్మికుడు, మాధవనగర్**

ఇటీవల వరుసగా కురిసిన భారీ వర్షాల కారణంగా మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. దీంతో మగ్గం సామాన్లు పూర్తిగా తడిసిపోయాయి. నీరు నిల్వఉండటంతో వారం రోజులుగా ఉపాధిని కోల్పోయాం. కనీసం మగ్గం సామాన్లు ఆరబెట్టడానికి 15 రోజులు పడుతుంది. అప్పటి వరకు పస్తులు ఉం. డాల్సివస్తోంది.కావున చేనేత కార్మికులకు వర్షాల భృతి అందించి ప్రభుత్వమే ఆదుకోవాలి.

**వర్షాల వల్ల నష్టపోయాం: వెంకటనారాయణ, చేనేత కార్మికుడు**



వరుసగా కురిసిన జడివానతో తాము పూర్తిగా నష్టపోయాం. మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. నీటిని బయటకు తోసేసిన నీరు ఊరుతోంది. రోజు మగ్గం నేస్తే తప్పా కుటుంబ పోషణ జరగదు.. గత టీడీపీ ప్రభుత్వ హాయంలో వర్షాకాలంలో మగ్గం గుంతల్లోకి నీరు చేరినప్పుడు ఇబ్బందులు పడుతున్న సమయంలో నిత్యావసర సరుకులు అందిం చారు. ప్రస్తుతం కూడా ప్రభుత్వం తమకు నిత్యావసరకులు, భృతి ఇచ్చి ఆదుకోవాలి



## ఎస్కే యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ విన్నర్స్ ఎస్ఎస్‌బిఎన్

**బ్యాడ్మింటన్ రన్నర్స్ గా ఎస్ఎస్‌బిఎన్ జట్టు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన క్రీడా పోటీలలో ఎస్ ఎస్ బీ ఎన్ కళాశాల జట్టు బాస్కెట్బాల్ టోర్నీ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో ఎస్ఎస్బిఎన్ జట్టు ఎస్కేయూ జట్టుపై భారీ విజయం సాధించి ఎస్కేయూ అంతర్ కళాశాలల టోర్నీ విజేతగా నిలిచింది. అదేవిధంగా బ్యాడ్మింటన్ టోర్నీలో ఆర్ట్స్ కళాశాల విజేతగా నిల్వగా, ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల జట్టు రన్నర్ ఆఫ్ గా నిలిచింది. సోమవారం క్రీడా పోటీల చివరి రోజు కావడంతో కబడ్డీ ఫైనల్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎస్ఎస్బిఎన్ కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి : మండల టిడిపి నాయకులు



**బెలుగుప్ప న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎర్రగుడి టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ చౌదరి, ఆవులెన్న సర్పంచు రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. మండల పరిధిలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఏపీవో సూర్య ప్రకాష్ టిడిపి నాయకులు పాల్గొని ఆదివారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్. గుండ్లపల్లి మూడు సీసీ రోడ్లకు 11లక్షలు, ఎర్రగుడి గ్రామానికి సిసి రోడ్డుకు 9లక్షలు మరియు ఆవులన్న గ్రామానికి రెండు సిసి రోడ్లకు 9.30 లక్షలు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి, టిడిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేసి గ్రామాలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి ఎర్రగుడి కొట్టాల ప్రతాప్, రమేష్, శ్రీనివాసులు, దేవప్ప, ఎర్రి స్వామి, వెంకట స్వామి, నరసింహులు, ఎర్రగుడి ప్రభాకర్, పి ఆర్ ఇంజనీర్ పరశురాం, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్, అసిస్టెంట్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో దారుణం

### ఎర్ర నేల కొట్టాలలో మహిళ దారుణ హత్య

### అనుమానాస్పద స్థితిలో మృతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని మొదటి డివిజన్ పరిధిలో ఉన్న ఎర్రనేల కొట్టాల లో దారుణం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం నాగమ్మ (55) అనే మహిళను అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని సైఫుల్ల బ్రిడ్జి సమీపంలో ఉన్న లక్ష్మీ ఇడ్లీ సెంటర్ లో సదరు మహిళ రోజువారి కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమె ఎర్రనేల కొట్టాల పరిసర ప్రాంతాలలో గత పదివేల నుంచి జీవనం సాగిస్తోంది. లతా ఏడాది క్రితం తాను నివసిస్తున్న కొట్టం పడిపోవడంతో ఆమె ఎర్రని కొట్టాలలోని వీధిలో రెండవ అంతస్తులో ఉంటూ జీవనం సాగిస్తోంది. రోజువారిలాగే శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఆమె తన పనులు ముగించుకొని తాను నివసిస్తున్న గదిలోకి వెళ్లిపోయింది. ఆదివారం ఉదయం తను హొటల్కు రాలేదని యజమాని వారి ఇంటి యజమానికి ఫోను ద్వారా తెలియజేశాడు. దీంతో ఇంటి యజమాని భార్య ఆమెను విచారించేందుకు వెళ్లింది. అనేకసార్లు ఆమె పేరుతో పిలిచిన పలకక పోవడంతో తను నివసిస్తున్న గదికి ఉన్న డోరును తట్టింది. దీంతో ఒక్కసారిగా గది తలుపు తెరవడంతో ఆమె కంగుతినింది. అక్కడి పరిస్థితులు గమనించి ఆమె భయభ్రాంతులకు గురై తమ భర్తకు విషయాన్ని తెలియజేసింది.. దీంతో అతను హొటల్ యజమానికి సమాచారాన్ని అందించి వారిద్దరు గదిలో పరిశీలించగా మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిపడి ఉండటాన్ని గమనించారు. దీంతో వారు హుటాహుటిన నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమాచారాన్ని తెలియజేశారు. దీంతో మూడవ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేశారు. దీంతో అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



#### సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

నగరంలో మహిళ దారుణ హత్య చోటు చేసుకున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని మహిళ మృతికి సంబంధించిన అంశానికి సంబంధించి సమగ్ర విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి యజమాని చుట్టుపక్కల వారిని విచారించారు. ఇంటి పరిసరాలను ఇతర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు జాగిలాలు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుల జాడ కోసం వెతికాయి. అయితే సంఘటనా స్థలంలో కారంపొడి చెల్లి ఉండడంతో పోలీసు జాగిలాలు వెను దిరిగాయి. సంఘటన స్థలాన్ని అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసరావు, సిఐలు శాంతి లాల్, సాయినాథ్, శ్రీకాంత్, ఇస్మాయిల్, ఎస్సై రాంప్రసాద్, శ్రీనివాసులు పర్యవేక్షించారు.

#### మృతిపై అనేక అనుమానాలు

నగరంలోని ఎర్రనేల కొట్టాలలో జరిగిన హత్యకు సంబంధించి అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. సదరు మహిళకు కుటుంబ సభ్యులు ఎవరూ లేరని ఆమెకు సంబంధించిన వారు కూడా ఎవరు లేకపోవడంతో ఈ అంశానికి సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలంలో కారంపొడి చల్లి మొత్తం అంశాన్ని తప్పుదోవ పట్టించే విధంగా వారు వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. సంఘటన జరిగిన ప్రాంతంలో వెళ్లాలంటే ఇరుకైన సందులు కనీసం గాలి కూడా ఆడని పరిస్థితి ఉంది. అలాంటి చోట మహిళను అత్యంత దారుణంగా హత్య చేయడం వెనుక బలమైన కారణం ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇందులో ప్రధానంగా ఆస్తి, అక్రమ సంబంధం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## అభాగ్యులు, అనాథలకు అండగా ఉందాం

### మతిస్థిమితం సరిగా లేని మహిళను ఆశ్రమానికి తరలింపు

### - ఛేంజ్ ఫర్ సొసైటీ టీం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పరిధిలో మరమ్మ గుడి వెనక వీధిలో 21 వ వార్డు నందు నివాసం ఉంటున్న ఒంటరి అనాధ మహిళ మతిస్థిమితం సరిగా లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని చూసి కాలనీవాసులు సమాచారం అందించారు. ఈ సమస్యపై స్పందించి, చేంజ్ ఫర్ సొసైటీ టీం, సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ మరియు దాతలు సహకారంతో ఈ రోజున అనంతపురం జిల్లా నార్పల మండలం కురగానపల్లి చెన్నకేశవ అనాథ వృద్ధుల ఆశ్రమానికి కాలనీవాసులు మరియు గౌరవనీయ పెద్దల ఆధ్వర్యంలో చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజేషన్ సభ్యులు వెహికల్ సహకారంతో రాయదుర్గం నుంచి ఆశ్రమానికి పంపించడం జరిగింది. ఈమె అవసరాలను ఇన్ని రోజులు దగ్గరుండి తీరుస్తూ ప్రతి కష్టంలోనూ ఈమె బాధ చూసిన కాలనీ వాసులకు ఆ భగవంతుడి ఆశీస్సులతో మంచి జరగాలని, మనస్ఫూర్తిగా ఆమె తరఫున కాలనీ వాసులు చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజేషన్ సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు. రాయదుర్గం పరిసర ప్రాంతాల్లో అభాగ్యులు అనాధలు నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు కు తాము ఎప్పుడూ అండగా ఉంటా మని వారికి ఈ అవసరం వచ్చిన మా టీం సభ్యులకు సంప్రదించాలని టీం సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి.యమ్ నాదల్, సాధిక్, కౌన్సిలర్ నాయకుల రామాం జినేయులు, మహిళా సమైక్య తాలూక ప్రధాన కార్యదర్శి పార్వతి, చేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసిన సీఐ శివరాముడు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం గుట్టుకూరు గ్రామం మణిపాల్ స్కూల్ ఎదురుగా ఉన్నటువంటి చెట్లలో పేకాట ఆడుతున్న ఐదు మంది పేకాట రాయుళ్లను సీఐ శివరాముడు ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ శివరాముడు మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వారి వద్ద ఉన్న రూ.8,170లు మరియు 5 సెల్ ఫోన్లు, 5 బైకులను స్వాధీనం చేసుకున్నామని తెలియజేశారు.







# పడకేసిన ప్రభుత్వ ఆసుపత్రి

▸▸ మొదటి పేజీ తరువాయి

అని ప్రజలు మండిపడుతున్నారు. రొద్దం మండలంలో19 పంచాయతీలకు ఏకైక పెద్ద ఆసుపత్రి ఇది ఎంతోమంది నిరుపేదలు ఆరోగ్య సమస్యలపై ప్రతిరోజు వస్తూ ఉంటారు. అలాంటి ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకొని ఇందులో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు,ఇతర వైద్య సిబ్బంది, వర్షం వస్తే కారే భవనాలలో పై కప్పు కూలుతుందేమో అని భయం భయం గా విధులు నిర్వహిస్తున్నారు పేదవాడికి వైద్యం అనేది నిత్యం అవసరం అలాంటి నిత్యం అవసర ఆసుపత్రిని పునర్నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చాలామంది ప్రజలు,రోగులు,వాపోతున్నారు. స్థానికంగా ఆరోగ్య సిబ్బంది ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు40 ఏళ్ల కిందట ప్రభుత్వం కోటర్స్ నిర్మించారు. పై కప్పు పగుళ్లు కారణంగా వర్షపు నీరు లోపలికి వచ్చి శిథిలా వ్యవస్థలో చేరుకున్నాయి. దీనికి ప్రత్నయం గా నూతన ఆసుపత్రి నిర్మాణానికి మంజూరై పునాదులకే పరిమితి అయ్యి పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయి. అక్కడున్న ఇనుప కడ్డీలు పుచ్చిపోతున్నాయి. ఇక్కడ రోగులకు పడకలు ఏర్పాటు చేసి తగినంత సిబ్బందిని ఏర్పాటు చేస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు పొందేందుకు అవకాశం ఉంటుంది. లేనివారికి వైద్యం అందరిని ద్రాక్ష మాదిరిగా తయారయింది. ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులు సంబంధిత శాఖలతో సంప్రదించి నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని రొద్దం మండల ప్రజలు కోరుతున్నారు.



## వ్యాను ఢీకొని ఆవు మృతి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం సమయంలో గుడ్రాల ఓబులేసు అనే రైతు తన ఆవును తోలుకొని రోడ్డు దాటుతుండగా ఉరవకొండ నుండి అనంతపురంకు వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనము అతివేగముతో వెళుతూ, ఆవును ఢీకొట్టడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది, రైతు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడంతో వాహనాన్ని సిసి ఫుటేజ్ ద్వారా టాటా అల్ట్రా నెంబర్ టిఎన్ డిసి 6030 అని కనుగొని కేసు నమోదు చేశారు. 70000 రూపాయల విలువ గల ఆవు చనిపోవడంతో దానిపై ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబం తీవ్ర నిరాశకు గురై ఉన్నారు. ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ పై, వాహనంపై తగు చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతు పోలీసులను కోరుతున్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఆనందం.. ఆనందమాయే

### రూ.13కోట్లతో 24 కిలోమీటర్ల తారు రోడ్డుకు పనులు ప్రారంభం

### ఏడు గ్రామాల ప్రజలు హర్షం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నారు. అందులో భాగంగానే శెట్టూరు మండలం యాటకల్లు వయా బ్రహ్మస ముద్రం మండలం కోనాపురం, కొండాపురం మామడురు, నంజపురం, బ్రహ్మసముద్రం, కన్నెపల్లి గ్రామాల మీదుగా తారు రోడ్డుకు పనులు ప్రారంభం. పనులు ప్రస్తుతం యుద్ధ ప్రతిపదికిన జరుగుతున్నాయి. ఈ రోడ్డు 24 కిలోమీటర్లు 13 కోట్లతో బడ్జెట్ తో ప్రారంభం కావడంతో పై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పై గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలు నుండి రహదారి బాగాలేక చాలా ఆగచాట్లు పడ్డామని ఇక మా ప్రయాణ కష్టాలు ఉండవని హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి : సిఐ మస్తాన్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** వాహనదారులు రోడ్డు నియమ నిబంధ నలను తప్పకుండా పాటిం చాలని అప్పుడే గమ్యం క్షేమంగా ఉంటుందని గుంతకల్లు రెండవ పట్టణ సీఐ మస్తాన్ తెలిపారు. గుంతకల్లు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహనదారుల యొక్క ధ్రువత్రాలను పరిశీలించి పాటించాల్సిన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులతో మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించాలని ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించరాదని తెలిపారు. డ్రైవర్లు సీటు బెల్టు తప్పకుండా పెట్టుకోవాలని యువత వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఎవరైనా రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగలున్నారు... రైతులు జాగ్రత్త

### అనుమాన వ్యక్తులు కనిపిస్తే ఎస్ఐకి తెలపండి : విద్యుత్ అధికారి గంగాధర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల విద్యుత్ వినియోగదా రులకు, రైతులకు ముఖ్యంగా తెలియజేయడమే మనగా శనివారం రాత్రి కోనంపల్లి గ్రామంలో దొంగలు కట్టమీద ఉండే ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి ట్రాన్స్ఫార్మర్లలో ఆయిల్ ను తీసివేసి లోపల ఉండే రాగి వైరు దొంగల దొంగతనం చేసుకుని పోవడం జరిగిందని కావున రైతులు రాత్రి సమయాల్లో కట్టమీద ఉండే ట్రాన్స్ఫార్మర్లలోన ఉండే రాగి వైర్లను దొంగలు సులభంగా దొంగతనం చేయుచున్నారు. కాబట్టి రైతులు రాత్రి సమయాల్లో నిఘా పెట్టి కాపుల ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినచో ఎస్ఐ శివాకు ఫిర్యాదు చేయాలని విద్యుత్ శాఖ అధికారి గంగాధర్ తెలిపారు.

## ప్రజలకు ఏ సమస్య వచ్చినా
# మనం బాధ్యతగా పనిచేయాలి

**బదిలీపై వచ్చిన అధికారులకు.. ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**పలువురు అధికారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వక భేటీ**



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఏ సమస్య వచ్చినా బాధ్యతగా పనిచే యాలని పలువురు అధికారులకు... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి రాప్తాడు నియోజకవర్గానికి బదిలీ పై వచ్చిన పలువురు అధికారులు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం రూరల్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వచ్చిన శేఖర్, రాప్తాడు మండల విద్యుత్ శాఖ ఆసిస్టెంట్ ఇంజనీర్ శివ కుమార్ తదితరులు అనంతపురం క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సునీత పలు సూచనలు చేశారు. ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారని.. అధికారుల వద్దకు వెళ్తే సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం వారిలో కలిగించాలన్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. ముఖ్యంగా పోలీసులు పార్టీలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. విద్యుత్ కోతలు లేదా ఇతర ఏదైనా సమస్యల వలన పంటలు ఎండితే కచ్చితంగా మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని సునీత అన్నారు.

## ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్
# పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

**అనంతపురం మేజర్ న్యూస్**





ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పట్టణ శాఖ ,అనంతపురం నూతన అధ్యక్షులుగా ఆరవేటి ప్రసాద్ ఏకగ్రీవంగా ఆదివారం సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఆరవేటి ప్రసాద్, వారి కార్యవర్గ సభ్యుల చేత కూడా ప్రమాణ స్వీకారం చేయించాల్సిందిగా జిల్లా అధ్యక్షులు నేటి ఎన్నికల అధికారి అయిన భవనారి వెంకటేష్ బాబు ని కోరగా, నూతన కార్యవర్గ సభ్యుల చే ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులతో పాటు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యదర్శిగా గడ్డం విజయ్ కుమార్, కోశాధికారిగా కొత్త మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా బయనగారి బద్రీనాథ్, నిచ్చెన మెట్లు నాగేంద్ర, బయనగారి రమేష్‌బాబు,వీరబ్రహ్మశ్రీధర్, కోవూరు సుకుమార్.

**సహాయ కార్యదర్శులుగా..**

రొట్టెల సురేష్, కోవూరు రేవంత్ ,మేడ ఫణి ,అచ్యుత వెంకట శ్రీధర్, సకల అనిల్ కుమార్ .

**కార్యనిర్వాహక సభ్యులుగా..**

ఎస్ నరేష్ బాబు, టి రమణ ప్రసాద్ ,మంచి కంటి మహేష్, గాదంశెట్టి కిరణ్ కుమార్, పరచూరు తేజ, చక్కా కిరణ్, రమణ. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా యక్కల జనార్ధన్ వ్యవహరించారు. జమా ఖర్చు వివరాలను నిచ్చెన మెట్ల నాగేంద్ర కోశాధికారి హాజరైన సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగ గోపాల్ మచ్చా నర్సింహులు కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మేడా రామ్ నాథ్ ఆర్ సి బి ఎస్ ట్రస్ట్ మాజీ అధ్యక్షులు, మహిళా విభాగ్ పట్టణ శాఖ గూడూరు అనురాధ, ఆవోపా జిల్లా గౌరవాధ్యక్షులు జయంతి శ్రీనివాసులు, ఆవోప జిల్లా కార్యదర్శి జయంతి సత్యారాం, ఆవోప పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు భూపాలం కిషోర్, ఆర్ సి వి ఎస్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శంకరప్ప, తిరువీధుల జగదీష్ హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను వారి కార్యవర్గ సభ్యులను జిల్లా ఆవోపా అధ్యక్షులు భవనారి వెంకటేష్ బాబు మరియు వారి కార్యవర్గము ఘనంగా సత్కరించింది. హాజరైన అధితులందరూ నూతన అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఆర వేటి ప్రసాద్ వారి కార్యవర్గ సభ్యులు మహిళా విభాగ్ అధ్యక్షురాలు గూడూరు అనురాధ, భువన, కాకుమాని చంద్ర కళ, అతిథులను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.







## చారిత్రాత్మక కట్టడానికి
# ఊపిరి

**- స్థానికుల ప్రశంసలు అందుకున్న అనిల్ కుమార్**

**- తెలంగాణ టూరిజం మంత్రి చేతుల మీదుగా గ్లోబల్ అవార్డు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

అనంతపురం కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కోనేరును పునరుద్ధరించి చారిత్రాత్మక కట్టడానికి ఊపిరి పోశారు అనంతపురం అనిల్ కుమార్. అందుకు గాను ఆయనకు గ్లోబల్ టూరిజం అవార్డ్స్ 2024 అరుదైన గౌరవం లభించింది.

**మరిన్ని వివరాల్లోకి...**

అనంతపురం శివారులో ఉన్న 14వ శతాబ్దానికి చెందిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కోనేరు తెలియని వారు ఉండరు. చాలా దశాబ్దాల పాటు ఈ కోనేరు శిథిలావస్థలో ఉండడం దాన్ని అనంతపురం అనిల్ కుమార్ 2020లో గమనించడం. పూర్వ వైభవం తేవాలి అనే ఉద్దేశంతో ఓ యజ్ఞములాగా కేవలం 7 రోజుల్లో దాన్ని పునరుద్ధరించి అందులో ఒక బోరు వేయించి మళ్లీ ఆ కోనేరు నిండా నీళ్లు వచ్చేలా చేసి దాన్ని అందరికీ అందుబాటులో తెచ్చారు దేవస్థానం వారి సహకారంతో అనిల్ కుమార్. ఇటువంటి చారిత్రాత్మక కోనేరును మన సంస్కృతిని ప్రతిబింబించే వాటిని పూర్వ వైభవం తేవడం వల్ల వాటిని జనాల్లోకి తీసుకొని వెళ్లడం వలన టూరిజంకి ఎంతో మేలు జరిగే ఒక విషయం. అటువంటి ఒక సున్నితమైన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏటా గ్లోబల్ టూరిజం అవార్డ్స్ వివిధ నగరాల్లో కార్యక్రమం జరిపేది ఈ సంవత్సరం గ్లోబల్ టూరిజం అవార్డ్స్ 2024 హైదరాబాద్ నగరంలోని తాజ్ డెక్కన్‌లో జరగడం విశేషం. అనంతపురం అనిల్ కుమార్ పునరుద్ధరించిన కోనేరుతో అవార్డు సాధించడం అనంతపురం నగరానికి గర్వకారణంగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి చేతులు మీదుగా అనిల్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఎన్నో మన జిల్లాలో విలువైన చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని వాటిని పట్టించుకున్న పాపాన టూరిజం శాఖ గాని పురావస్తు శాఖ గాని దృష్టిసారించలేదని బాధపడ్డారు. తనలాంటి వారు ముందుకొచ్చి తమ డబ్బు ఖర్చుపెట్టి ఏమన్నా చేయాలన్నా కానీ ఈ ప్రభుత్వ శాఖలో ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. 2020లో ఈ కోనేరు విషయంలో కూడా అదే జరిగిందని ఈ శాఖల చుట్టూ ఎంత తిరిగినా ప్రయోజనం లేకపోయినా తానే ముందడుగు వేసి పునరుద్ధరించిన ఇప్పటికీ ఇంతటి చరిత్ర ఉన్న కోనేరుని మన జిల్లా టూరిజం మ్యాప్ లో లేకపోవడం సిగ్గుచేటని ఆవేదన చెందాడు. ఈ అవార్డుతోనైనా సంబంధిత అధికారులు యంత్రాంగం మేలుకొని ఇటువంటి వాటిని ప్రజల సహకారంతో బాగుచేసి ప్రజలకు మన అనంతపురం ఘన చరిత్ర చాటి చెప్పాలని కోరుకున్నారు. ఈ కోనేరు జీవం పోసుకోవడానికి ప్రధాన కారణం ఇద్దరు ఎలక్ట్రిషన్లు ఈ కోనేరుపై దృష్టి పెట్టి తమకు చేతనైనంత చేసి మధ్యలో వదిలేయడం దాన్ని కొన్ని సంవత్సరాల తర్వాత తన కంట పడటం దేవస్థానం వారు సహకరించడం అన్నీ కలసి ఇలా జీవం పోసుకుందని, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ముందుకొచ్చి అధికారులు చిత్తశుద్ధితో మన ఘన చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అనే దృఢ సంకల్పం ఉంటే తనలాంటి ఎందరో ముందుకు వచ్చి చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తే ఇలాంటి ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు ఊపిరి పోసుకుంటాయని గుర్తు చేశారు.









> **అనంతలో అనిల్ అన్యాయాన్ని సహించడు. అవినీతికి ఆమడ దూరం. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించడంలో నికార్సయిన మగాడు. అనంతలో పచ్చదనం కోసం ఆయన పడుతున్న పాట్లు అనిర్వచనీయం. ఎన్నో మహా వృక్షాలను బతికించాడు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ఆయన పడుతున్న తాపత్రయం మాటల్లో చెప్పలేం. పారిశుద్ధ్య మెరుగు కోసం నిత్యం అనంత ప్రజల్లో తిరుగుతూ వారిలో కలిసిపోతున్నారు. పేదలకు సహాయం చేయడం, నిరుపేద విద్యార్థులకు ఆపన్న హస్తం అందించడంలో ఆయనకు సాటి లేరు. అనంతపురం డిస్కవర్ యూట్యూబ్ ఛానల్ పేరుతో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పాటుపడుతున్నారు. ఇక ఇలా చెప్పుకుంటూ పోతే లక్షలాది మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి హరిత అనంత కోసం పాటుపడుతున్నాడు.**

## పరిగి చెరువుకు భారీగా చేరుతున్న వరద నీరు

### - ఉధృతంగా ప్రవహిస్తున్న జయమంగళ నది



పరిగి మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని కొరటగిరి మధుగిరి ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు జయమంగళ నది భారీ వర్షాలకు వరద నీటితో పరవళ్ళు తొక్కుతుంది. శనివారం రాత్రి కురిసిన వర్షాలకు నదీ ప్రవాహం ఆదివారం పరిగి మండలంలోని ప్రవేశించింది భారీగా వస్తున్న వరద నీటిని పరిగి చెరువుకు మళ్ళిస్తున్నారు. గత వారం రోజులుగా పరిగి చెరువుకు వరద నీరు వస్తోంది అయితే ఆదివారం జయ మంగళ నది ఉధృతంగా ప్రవహించడంతో పరిగి సమీపంలోని పాయకట్ట వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంది. నదీ ప్రవాహం పెరుగుతుందన్న సమాచారంతో తహసిల్దార్ ముందస్తు జాగ్రత్తగా శ్రీరంగరాజు పల్లి గోరవనహళ్లి ముళ్ళమోతుకుపల్లి గ్రామస్తులకు నదీ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లరాదని పశువులను ప్రవాహాలు దాటించడానికి ప్రయత్నించకూడదని హెచ్చరించారు. పరిగి చెరువుకు ఈ ఏడాది భారీగా వరద నీరు రావడంతో ఈ ప్రాంత ప్రజల ఆనందానికి అవధులు లేవు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పత్తి చలపతి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ జన సేన ఇన్ ఛార్జ్ పత్తి చంద్రశేఖర్ తండ్రి పత్తి చలపతి ఇటీవల మృతి చెందారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పత్తి చలపతి అన్న గారు మృతి చెందడంతో అనంతపురంలో నివాసం ఉన్న పత్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సింధూర రెడ్డి పరామర్శించారు . పత్తి చలపతి సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగారని, ఆతర్వాత జనసేన పార్టీలో అత్యంత చురుగ్గా నియోజకవర్గంలో ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి పత్తి చలపతి అని ఎమ్మెల్యే పల్లె సింధూర కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్తి చలపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## రాగులపాడు పంప్‌హౌస్ నుండి కాలువలు తవ్వి తాగు, సాగునీరు అందించాలి..

**- మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లోని గ్రామాలకు సాగునీరు అందించేందుకు రాగులపాడు పంప్‌హౌస్ నుండి కాలువ నిర్మాణ పనులు చేపట్టి తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, రైతు సంఘం నాయకులు సంధి రెడ్డి జయ రాములు, సిపిఐ పార్టీ గుంతకల్లు మండల కార్యదర్శి పి రాము రాయల్‌లు ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని ఉరవకొండ-గుంతకల్ నియోజకవర్గాలలోని చెరువులకు హంద్రీ నీవా నుండి కృష్ణా జలాలను తరలించే రాగులపాడు పంప్ హౌస్ దగ్గర నుండి కాలువల ద్వారా నిరంధించే పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017 ఏప్రిల్ 20న పామిడి బహిరంగ సభలో రైతులకు తన పుట్టినరోజు కానుకగా ఈ పనులు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఆ తర్వాతనే ఈ పనులకు అడ్మినిస్ట్రేషన్ మంజూరు లభించిందన్నారు. రూ. సుమారు 42 కోట్లతో పనులు ప్రారంభించాలని అప్పట్లో ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు నిధులు ఇస్తానని టెండర్లు కూడా పిలవడం జరిగిందని, అయితే నిధులు విడుదల చేయనందువలన భూ సేకరణ జరగలేదని, పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రిగా మీరు స్పందించి ఉరవకొండ- గుంతకల్ రెండు నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే రాగులపాడు నుండి ధోని ముక్కల, మల్లెంపల్లి పులుగుట్టపల్లి, నెలగొండ, నల్ల దాసరపల్లి, వెంకటం పల్లి ,నాగసముద్రం, అయ్యవారిపల్లి పామిడి మండలం వరకు ఉన్న గ్రామాలకు నీటిని అందించే చెరువులకు ఈ కాలువ పనులను పూర్తి చేయుటకు నిధులు విడుదల చేయాలని జగదీష్ కోరారు.



### రాప్తాడు నియోజక వర్గానికి

## హంద్రీనీవా నీరు తెచ్చిన ఘనత టిడిపిదే..

### - కుంటిమద్ది చెరువులో మనవడితో కలిసి గంగపూజ నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ..

### - భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం..

**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇక ఎప్పుడూ తమ ప్రాంతానికి నీరు రావన్న చోట కూడా.. చెరువులు నింపామని ఆమె గుర్తు చేశారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది చెరువుకు హంద్రీనీవా కాలవ ద్వారా నీరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువు మరవ పారుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామస్తులు, స్థానిక టిడిపి నాయకులతో కలసి కృష్ణా జిల్లాలకు గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పరిటాల రవీంద్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన మనవడితో కలిసి కుంటిమద్ది చెరువు మరువ వద్ద గంగపూజ నిర్వహించి.. చీర - సారెను గంగమ్మకు సమర్పించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు రాప్తాడు నియోజకవర్గంలో అనేక చెరువులకు నీరు తీసుకొచ్చామన్నారు. హంద్రీనీవా నీటితో చెరువులకు నీరందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. కుంటిమద్ది చెరువు మరువ పారుతుండడంతో ఇక్కడ గ్రామస్తులు సంతోషానికి అవధులు లేకుండా పోయాయన్నారు. మంగళవారం చెరువు నిండిన నేపథ్యంలో ఆనవాయితీ ప్రకారం దేవర కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పడం సంతోషం కలిగించిందన్నారు. మరోవైపు గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయన్నారు. వేరుశనగ, కంది, టమోటా,



బొప్పాయ వంటి పంటలకు అపారనష్టం వాటిల్లిందన్నారు. బాధిత రైతులకు వెంటనే పరిహారం అందించే విధంగా తమ ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చె నాయుడు ను తమ నియోజకవర్గానికి రావాలని... పంటలు పరిశీలించాలని విజ్ఞప్తి చేశామని. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఖచ్చితంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటా మన్నారు... ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, తదితర టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### - వాళ్ళు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట - వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

**కదిరి, మేజర్ న్యూస్ :** గ్రామాలే అభివృద్ధికి పట్టుకొమ్మలని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ఆదివారం కదిరి రూరల్ మండలంలోని పట్నం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కు ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లా డుతూ వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని తమ ప్రభుత్వ హయాంలో గ్రామంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టామ న్నారు. గ్రామంలో సంపద సృష్టించి అభివృద్ధి చేసే విధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు వేల కోట్లు నిధులు మంజూ రు చేశారన్నారు. అందులో భాగంగానే 18 కోట్లు చొప్పున నిధులు మంజూరు చేశారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడుతు న్నారని వాటిని అమ లు చేసే దిశగా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వడానికి కూటమి ప్రభుత్వం అమలు చేయడం తథ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అప్పుల భారంతో నింపి అప్పు లున్నా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా పేదల సంక్షే మానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే పింఛన్లు రూ.4 వేలు ఇచ్చిన ఘనత ప్రభు త్వానికి దక్కుతుంద న్నారు. గ్రామాలలో ఎక్కడ కూడా గత ప్రభుత్వ హాయంలో సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి చేసిన పాపాన లేద న్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో మంజూరైన నిధుల తోనే అభివృద్ధి పనులు చేపట్టారన్నా రు. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తూ రైతులకు భరోసాగా తమ ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రజలు అభివృద్ధి ప్రభుత్వం కృషి



చేస్తుందన్నారు. అధికారులు సైతం అభివృద్ధి వైపు దృష్టి సారించి సహకరిస్తు న్నారని పేర్కొన్నారు. హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీరు అందించి కదిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించడం, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండాఉపాధి కల్పిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు కావస్తు న్న అనేక సంక్షేమ పథకాలుపై దిష్టి సాధించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని కచ్చితంగా నెరవేరు స్తామన్నారు. పంచాయతీలో 11 పనులకు గాను 29.80 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకుభూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి పాలనలో పల్లెలకు పూర్వవైభవం తెచ్చేం దుకే పల్లె పండుగ కార్యక్రమం చేపడుతు న్నట్లు తెలిపారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, సర్పంచ్ చలపతి నాయక్, మండల కన్వీనర్ చె న్నకేశ వులు, ప్రసా ద్, జనసేన బిజెపి టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పల్లె పండుగ..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటంక మర్తాడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో యోగానంద రెడ్డి తెలిపారు. సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జేఈ శ్రీనివాసులు చల్ల నాగరాజ్ , గోరుకోటి వెంకటేష్, శేఖర ఏపీవో నాంచారమ్మ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే ఎన్డీఏ కూటమి లక్ష్యం

**ప్రతి గ్రామంలో పల్లె పండుగ**
**- మంత్రి సత్య కుమార్ యాదవ్.**





**ధర్మవరం మేజర్ న్యూస్:** అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యంగా పనిచేస్తుండడం వల్ల గ్రామంలోనూ నిధులు కేటాయించి ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మరియు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "పల్లె పండుగ వాతావరణంలో, మన గొట్లూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టడం ఎంతో ముఖ్యమైనది. కులం, మతం, వర్గం సంబంధం లేకుండా, మా గ్రామానికి దాదాపు 98 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని తెలియజేస్తున్నాను. మన గ్రామాన్ని మళ్లీ అభివృద్ధి చెందిన గ్రామంగా మార్చడం, అలాగే ఆంధ్రప్రదేశ్‌ను 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా నిర్మించుకోవడం కోసం ఈ కార్యక్రమాలు చేపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ పచ్చని చెట్లతో కలకలలాడేటివన్నీ వైసీపీ ప్రభుత్వం గ్రామాలన్నీ అభివృద్ధికి నోచుకోక కకావికలమైపోయిందన్నారు. మళ్లీ ఎన్డీఏ కూటమి రాగానే నాలుగు నెలల వ్యవధిలోని గ్రామాల్లో సమకూర్చి పచ్చదనాన్ని పరుచుకునేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఘనంగా దామాసి పల్లయ్య స్వామి ఊరేగింపు





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని చెన్న కొత్తపల్లి మండలం హరియాన్ చెరువు గ్రామంలో ఘనంగా దామాసి పల్లయ్య స్వామి ఊరేగింపు మహోత్సవం జరిగింది. బులిగొండ కొండమ్మ నరసింహులు కుటుంబ ఆధ్వర్యంలో వారి మొక్కుబడిగా ఈ కార్యక్రమం శనివారం రాత్రి 10 గంటల నుండి అంగరంగ వైభవంగా గ్రామంలో ఊరేగింపు మహోత్సవం నిర్వహించేందుకు మొదటిగా తమ ఇంటి నుండి పూజా సామాగ్రిని ఉరుములు తప్పట్లు తో స్వామివారి దగ్గరికి తీసుకువెళ్లి ప్రత్యేక అలంకరణ చేసి అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు మహోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ తమ కోరికలు తీర్చాలని కోరుకుంటూ స్వామి కృపకు పాత్రులయ్యారు. ఊరేగింపు నిమిత్తం తమ ఇంటి దగ్గర స్వామి ఉత్సవ ఊరేగింపు విగ్రహాల కు పొట్టేళ్లను బలిదానం ఇచ్చారు ఆదివారం తమ బంధువులు గ్రామ ప్రజలు అక్కడికి చేరుకుని మొక్కుబడలను తీర్చుకుంటూ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. బులిగొండ కొండమ్మ నరసింహులు దంపతులు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ కుమారులకు పుత్రోత్సాహం కలగాలని పెద్ద కుమారునికి కొడుకు చిన్న కుమారునికి కొడుకు జన్మించారని గతంలో స్వామికి మొక్కుబడి చేసుకున్నామని ఆ మొక్కుబడి తీరినందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని వివరించారు. దేవాన్ష్, దీక్షిత్, మునములకు కేశఖండన నిర్వహించుకున్నామని తెలిపారు. మా ఆహ్వానంగా ఇక్కడికి విచ్చేసిన బంధుమిత్రులకు గ్రామ ప్రజలకు పొట్టేళ్ల మాంసాహార అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో కుమారులు హరికృష్ణ, అశ్విని, పవన్ కుమార్ (ప్రేమ) నాగవేణి, రేగాడిపల్లి కాటమయ్య, సోమందేపల్లి శివయ్య, శివమ్మ, ధర్మవరం నల్లప్ప, రేగాడిపల్లి నాగన్న, నారాయణమ్మ, నాగేంద్ర తదితర బంధుమిత్రులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం.. ఎంపీటీసీ అరెస్ట్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎంపీటీసీని అరెస్టు చేసి కర్ణటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. అయన తెలిపిన వివరాలు మేరకు కర్ణాటక మద్యం టె ట్రా ప్యాకెట్లను గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయితీ పరిసర ప్రాంతాలలో విక్రయిస్తుండగా సమాచారం మేరకు సిబ్బంది తో కలసి దాడులు చేసి ఎంపీటీసీ మంజునాథ్ ను అరెస్టు చేసి అయన నుండి 480 మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే ఈ అక్రమ వ్యాపారంలో సంబందించిన పెసలపర్తి గ్రామానికి చెందిన విశ్వనాథ్ పరారి అయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అయన తెలిపారు.

# దేశ అభివృద్ధికి అందరూ కీలకపాత్ర వహించాలి - ప్రిన్సిపాల్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ అభివృద్ధికి యువతులు అందరూ కూడా కీలక పాత్ర వహిస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని కె హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, జాతీయ చేనేత నాయకురాలు జయశ్రీ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఢిల్లీ ఐఏఎస్ లక్ష్మయ్య అకాడమీ, సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా సివిల్స్ కోచింగ్ పై మహిళలకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తి చేసిన మహిళలకు ఉచిత ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఏఎస్ అకాడమీ లక్ష్మయ్య మాట్లాడుతూ మొత్తం 120 మందికి ఎగ్జామ్ పెట్టగా 25 మంది మహిళలు ఎంపిక కావడం జరిగిందని వీరందరికీ ఢిల్లీలో సివిల్ సర్వీస్కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జూమ్ మీటింగులో మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసిన నియోజకవర్గ ప్రజలకు ఏదైనా చేయాలన్న సంకల్పంతోనే సివిల్స్ కోచింగ్ పై మహిళలకు శిక్షణ ఇప్పించాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకరించిన ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులు లక్ష్మయ్య సంస్కృతి స్వచ్ఛంద సేవా రాష్ట్ర కార్యదర్శి వంటేరు శ్రీనివాసరెడ్డికి వారు కృతజ్ఞతలను తెలియజేశారు. భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

## ఇమామ్ వలి కుమార్తె నిఖా వేడుకల్లో మాజీ మంత్రి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని సచివాలయ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇమామ్ వలి కూతురు నిఖా వేడుకల్లో మాజీ మంత్రి సత్యసాయి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నియోజకవర్గ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నీకా వివాహ కార్యక్రమానికి వచ్చిన మంటరికి ఇమావలి కుటుంబ సమేతంగా ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు ఆమె వెంట సీనియర్ నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి అశోక్ కుమార్, మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎస్ ఏం భాష, రఫిక్, మాజీ డీలర్ బాబు తదితరులు ఉన్నారు.

## నారాయణ స్కూల్ కరస్పాండెంట్‌కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలో ఉన్న స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ యం లక్ష్మీపతికి ప్రతిష్టాత్మక డా. ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డు వరించింది. ఆయన విద్యారంగంలో చేసిన సేవలను గుర్తించి ఈఅవార్డును సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ (ఎస్ఎి ఎల్‌టిఓ)వారు గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీలో జరిగిన ప్రత్యేక సభలో నేడు ఆదివారం ఎస్‌పిఎల్‌టిఓ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, శ్రేయోభిలాషులు, లక్ష్మీపతికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సత్యసాయిబాబా అవతారప్రకటన దినోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సత్యసాయి భజన మందిరంలో సాయిబాబా అవతారప్రకటనదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొని ఆదివారం సాయంత్రం ఆయన చిత్రపటాన్ని ఎడ్ల బండిపై ఉంచి ప్రత్యేక అలంకరణ చేసి 9 మంది మహిళల కలిసి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. పేద ప్రజలకు సైతం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో ఒక గురువుగా ఆదర్శవంతుడిగా భగవంతుడిగా కొలువు తీరారని సాయి సేవా సమితి కమిటీ సభ్యులు తెలియజేశారు. ఊరేగింపు కార్యక్రమంలో అశ్వర్థ నారాయణ, సీతారాములు, నవీన్ కుమార్, వెంకటరాముడు, కుమార్, సురేంద్ర, మార్కండేయ, శ్రీనివాసులు, మంజునాథ్, సూరి, రామకృష్ణ, రామయ్య, గంగాధర్, అరుణమ్మ రత్నమ్మ, శ్రీ లత, రాధమ్మ, కృష్ణవేణి, వరలక్ష్మి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామగిరిలో భూ సమస్యల పరిష్కార వేదిక..

**-పాల్గొననున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...**



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు రామగిరి మండల కార్యాలయం నందు ప్రజా రెవెన్యూ దర్బార్ నిర్వహించనున్నట్లు టిడిపి అధికార ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రజా రెవెన్యూ దర్బార్ కు రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ మరియు ధర్మవరం ఆర్డిఓ , రామగిరి మండల అధికారులతో కలసి రైతులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భూ సమస్యలున్న ప్రతి వారుపాల్గొని మీ సమస్యలకు పరిష్కరించుకోవాలని టిడిపి అధికార ప్రతినిధులు తెలిపారు.

## మంత్రిని కలిసిన వాల్మీకి బోయ సంఘం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆదివారం వాల్మీకి జాతి గిరిజన రిజర్వేషన్ల అంశాన్ని పరిష్కరించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్‌ను గొట్లూరు చంద్ర ఇంట్లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, రాష్ట్ర జాయింటు సెక్రేటరి గౌరవ చెడిపోతుల కేశవ మరియు గౌరవ సంఘం సభ్యులు ముత్యాలు కొండపల్లి మోహన, అడ్వకేటు మల్లికార్జున, మేకల శివయ్య, రాజ్ కూమార్ అన్న మరియు ఇతర సబ్యులు కలిసి విన్నవించడం జరిగినది. ఈ సందంర్బంగా మంత్రి ఈ విషయం ముఖ్యమంత్రి ద్రుష్టికి తీసుకెల్లి తగిన విధంగా సమస్య పరిష్కారం కొరకు సహాయ సహకారం అందిస్తాను అని హామి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీనివాసరావు, వాల్మీకి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ

**– ఎంపీడీవో రఘునాథ్ గుప్త**



**నల్లచెరువు మేజర్ న్యూస్** :రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పల్లి పంచాయతీ సంజీవపల్లి యందు పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పట్టం కడుతూ. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ పనులను ప్రారంభించడం ఆనందదాయకం అని. మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులకు సహకరిస్తున్న కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో మంజుల, ఏవో రాజశేఖర్, కార్యదర్శి గంగాధర్, సచివాలయ సిబ్బంది, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన వైసిపి నాయకుడు పూల



నల్లచెరువు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జోగన్నపేట సర్పంచ్ దాసరి శ్రీనాథ్ రెడ్డి సోదరుడు విశ్వనాథ్ రెడ్డి వైకుంఠ సమా రాధన కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ వైస్సార్సిపి నాయకులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గోని చిత్రపటానికి పూల మాలవేసి నివాళుర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యు లును కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయనతో పాటు వైస్సార్సీపీ నాయకులు. కార్య కర్తలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ గుండెపోటుతో మృతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** : పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాధవప్ప 70 ఆదివారం గుండెపోటుతో హఠాత్ మరణం పొందారు. ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్ళగా అక్కడే గుండె గుండెపోటుకు గురి అయి, కుప్పకూలి అక్కడే పడిపోవడంతో, స్థానికులు హుటాహుటిన పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గతంలో కాంగ్రెస్ , ప్రస్తుతం వైఎస్ఆర్సిపి లో చురుకైన నాయకుడిగా ఎదిగారు, పార్టీలో కురబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్గా, పనిచేస్తూ క్రియాశీలక పాత్రను పోషించారు. సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పనిచేసి ఇటీవల వైఎస్ఆర్సిపిలో మంచి నేతగా పేరుపొందారు. ఈయన మరణం పట్ల కాంగ్రెస్, వైఎస్ఆర్సిపి నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి నీ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పుట్టపర్తి ఎంపీపీ, ఏ వి రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి తండ్రి, వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్లు నరసారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాధర్, పుట్టపర్తి జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, మాజీ సర్పంచ్ చిత్తరంజన్ రెడ్డి, జగరాజు పల్లి సూర్యనారాయణ రెడ్డి, జగరాజు పల్లి సర్పంచ్ మల్లీ రెడ్డి, రాచువారి పల్లి సర్పంచ్ వెంకటప్ప, పెదపల్లి మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, పైపల్లి సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచులు మురారి, మురళి, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఊటుకూరులో వాల్మీకి జయంతి వేడుకలు

పరిగి మేజర్ న్యూస్ : వాల్మీకుల ఆరాధ్య దైవం ఆదర్శప్రాయుడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఆదివారం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. మహిళలు జ్యోతులతో ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి సమర్పించారు. గ్రామంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమేష్ కుమార్ ప్రముఖ న్యాయవాది టిడిపి నాయకులు శివశంకర్ మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప వాల్మీకిలు పాల్గొన్నారు.



# కుళ్ళిన వేరుశనగ.. నష్టాలపాలైన అన్నదాతలను ఆదుకోవాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్** : ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేస్తే చేతికి వస్తుందనుకున్న సమయంలో పంట చేతికందక నష్టాల బారిన పడి చవి చూడడం జరిగింది. మండలంలోని గోపే పల్లి గ్రామానికి చెందిన దాదిరెడ్డి వెంకటరామిరెడ్డి 5 ఎకరాలలో వేరుశనగ సాగు చేయడం జరిగిందన్నారు. పంట నూర్పిడి చేయడం జరిగిందని, ఇదే సమయంలో తుఫాన్ వారం రోజులకు కురుస్తున్న భారీ వర్షాలకు వేరుశనగ పంట చేను లో పాడైపోయింది ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు ఎకరా లలో సుమారు రెండున్నర లక్షలు రూపాయల పైబడి పంట సాగు చేసేందుకు వ్యవసాయ పెట్టుబ డులు వెచ్చించినట్లు తెలిపారు. కనీసం పశుగ్రాసం కూడా పశువులకు దక్కలేదని వాపోయారు. ఉన్న అరకొర వేరుశనగ కాయలు మొలకలు వచ్చి పంట చేన్లోనే పాడైపోయింది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని రైతాంగానికి బాసటగా ఉండాలని మండల రైతులు కోరుతున్నారు. గోపేపల్లి గ్రామంలోని కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాలలో రైతులు పంట నూర్పిడి చేసి నష్టపోయారని మండల రైతాంగం కోరుతున్నారు. జిల్లా అధికారులు వేరుశనగ సాగు చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని మండల రైతన్న కోరుతున్నారు. అసలే అరకొరగా పంటలు



సాగుచేసిన రైతాగానికి తుఫాన్ దెబ్బతో కోలుకోలేని దుస్థితి నెలకొందని రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయ రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ప్రకటనలు చేస్తున్నారు. ప్రస్తుతం వేరుశనగ పంట కంది పంటసాగు చేసిన రైతుల దుస్థితిని పరిశీలించి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెదేపా ప్రభుత్వాన్ని మండల రైతాంగ విజ్ఞప్తి చేస్తున్నారు. పంటల బీమా పంట నష్టప రిహారం మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని మండల రైతుల కోరుతున్నారు.

# పల్లె పండగతో సమగ్రాభివృద్ధి



పరిగి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగతో గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెదేపా టీడీపీ నాయకులు బాలాజీ అన్నారు. మేజర్ పంచాయితీ కోడిగెనాహళ్లిలో ఆదివారం అభివృద్ధి పనులకు పంచాయితీకి 52 లక్షలు మంజూరైనట్లు పంచాయితీ సెక్రటరీ అరుణ ఈ సందర్భంగా తెలిపారు మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి సర్పంచ్ సాకమ్మ క్రిష్టప్ప మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ బాలాజీ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్యనారా యణ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధికి ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈకార్యక్రమంలో సోమప్ప నారాయణ రెడ్డి రఘ వెంకటేష్ బంగారు చంద్ర నంజుండప్ప ప్రవీణ్ రెడ్డి నూరుల్లా పాల్గొన్నారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో జడ్పిటిసి, సర్పంచులు బిజెపిలో చేరిక

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ సమక్షంలో ఆదివారం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ జడ్పిటిసి తిరుమల భాయి, ఆమె భర్త సేవే నాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ తిరుపాల్ నాయక్, మండల ఉపాధ్య క్షుడు వెంకటరెడ్డి, పత్ర సంఘం జిల్లా అధ్య క్షులు నాగప్ప, పొ దరాళ్లపల్లి ఎంపీటీసీ జయాభాయి, దొరిగల్లు -1,ఎంపీటీసీ తిరుపాలమ్మ, పొదరాళ్ల పల్లి సర్పంచ్ నాగభూషణ, సంకే పల్లి సర్పంచ్ లక్ష్మీప్రసన్న, ఆమె భర్త గోపాల్, మొగలచెట్ల పల్లి వైసీపీ నాయకు లు లక్ష్మన్న పార్టీలో చేరారు. నాయకులం దరికీ మంత్రి పార్టీ కండువా వేసి బిజెపిలోకి సాధారంగా ఆహ్వానించారు. అంతకుముందు గ్రామ శివారులో బిజెపి పార్టీ నూతన కార్యాలయాన్ని మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పొంగిపొర్లుతున్న కొత్తపల్లి చెరువు



అమడగూరు, మేజర్ న్యూస్: అమడగూరు లో ఆదివారం కురిసిన కుండపోత వర్షానికి మండలంలో ఏ కొత్తపల్లి, గువ్వలపల్లి చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఏ. కొత్తపల్లి చెరువు మరువ పోవడంతో మాజీ జడ్పిటిసి పొట్టా పురుషోత్తంరెడ్డి గ్రామస్తులతో కలిసి చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. భారీ వర్షానికి రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, వేరుశనగ, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షాలకు దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతు న్నారు.

# రెయిన్బో స్కూల్ కరస్పాండెంట్ జయసింహారెడ్డి ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జయసిం హారెడ్డి కి ప్రతిష్టాత్మక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డు అందుకోవడం జరిగింది. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి సదరన్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో అవార్డును ఆయన అందుకున్నట్లు తెలిపారు. ఎస్ పి ఎల్ టీ ఓ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగయ్య, ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతోపాటు జయసింహారెడ్డిని వారు సన్మానిం చారు. అవార్డు అందుకున్న కరస్పాండెంట్ కు శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం బాలాపురం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జయశ్రీ(16) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. అనంతపురంలోని శ్రీ సాయి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు చదువుతుంది.దసరా పండుగ సెలవులకు సందర్భంగా ఇంటికి వచ్చిన జయశ్రీ మ్యాథ్స్ లో రాణించలేకపోవడం వల్ల తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోగా ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# పత్తా లేని బీసీ హాస్టల్ వార్డెన్..

- తనకు ఉన్నతాధికారుల అండ ఉంది.. నేను రాకున్నా అడిగేవారు లేరు
- నేను ప్రతి నెలా ఉన్నతాధికారులకు మామూళ్లు ఇస్తున్నా.. నాకేమీ భయంలేదు..
- హాస్టల్ వచ్చే సరుకులు కూడా పక్కదారి పట్టిస్తున్న వార్డెన్?
- నేను ప్రజా ప్రతినిధికే భయపడను బడాయి మాటలు
- బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ ప్రవర్తనతో విస్మయం చెందుతున్న మండల ప్రజలు



**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** గ్రామీణ పేద పిల్లలు సైతం చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ప్రభుత్వ ఆశయానికి హాస్టల్ వార్డెన్లు పంగనామాలు పెడుతున్నారు. కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి చూడకుండా హాస్టల్ వార్డెన్లు కదిరిలో మకాం ఉంటూ.. యథేచ్ఛగా తమ కార్యకలాపా లలో మునిగి తేలుతున్నారు. నల్లచెరువు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ లక్ష్మి నారాయణ పనితీరు సపరేటు. ఆయన హాస్టల్‌కు ఎప్పుడూ వస్తారో తెలియదు.. వచ్చినా గంట పాటు కూడా హాస్టల్లో ఉండరని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నేటి వరకు ఒక్క రోజూ కూడా సాయంత్రం వరకు ఉన్న దాఖలాలు లేవు. కనీసం హాస్టల్ విద్యార్థులకు ఒక్క రోజూ కూడా మెను ప్రకారం భోజనం వడ్డించలేదని, వంట మాస్టర్ ఏ వంట వండితే అదే తినాలి.. లేదంటే అన్న రీతిలో హాస్టల్ వ్యవహారం కొనసాగుతోంది. మండలాల్లోని హాస్టళ్లను ఏబీసీడబ్ల్యూ అధికారి పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని ఆరోపణలు విన్పిస్తున్నాయి. తాను విధులకు రాకున్నా తనను అడిగే వారు లేరు.. తనకు ఉన్నతాధికారుల అండ ఉంది.. ప్రతి నెలా నేను వారికిమామూళ్లు ఇస్తాను.. ఇంకా నాకేమి భయం అంటూ హాస్టల్ వార్డెన్ బహిరంగంగానే పేర్కొంటారని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఈ హాస్టల్‌కు ఓ దండం అంటూ ఇటీవలనే విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ సిబ్బంది వాపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతే కాకుండా హాస్టల్‌కు వచ్చే సరుకులను కూడా వార్డెన్ పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు కోకొల్లలు. తాను ప్రజా ప్రతినిధులకే భయపడను..అంటూ హాస్టల్ వార్డెన్ వ్యవహార శైలి ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. బీసీ హాస్టల్ వార్డెన్ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మండల ప్రజలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విధులకు గైర్హాజరవుతున్న వార్డెన్ సరిగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - మంత్రి సత్య కుమార్ యాదవ్ - వైకాపా విధానాలపై మంత్రి ధ్వజం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యసాధన, ఆయన ఆశయాలు అనుసరిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, సుపరిపాలన, స్వ పరిపాలన ధ్యేయంగా ప్రతి గ్రామం అభివృద్ధి చెందడానికి కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడు తూ గ్రామాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందులు ఉన్న పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సుమారు 4,500 కోట్ల రూపాయ ల వ్యయంతో గ్రామాలలో సిసి రోడ్లు, తారురోడ్లు, పండ్ల తోటలు పెంపకం, నీటి సంరక్షణ నిమిత్తం ఇంకుడు గుంతలు, కందకాలు, గోకులాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. మండల పరిధిలో ఉపాధి, జలజీవన్, 15 ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర నిధుల ద్వారా సుమారు 20 కోట్ల రూపాయలు అభి వృద్ధి పనుల నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. తద్వారా మండల అభివృద్ధి మౌలిక వసతులు కల్పన చేపట్టినట్లు చెప్పారు. ఎంపీ నిధులతో సానే వారి పల్లి, పైపేడు, పెద్దన్నవారి పల్లి, మద్దన్నగారి పల్లిలో త్రాగునీటి కోసం ఆర్వో సిస్టంలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, సర్పంచు లక్ష్మీదేవి చంద్రాయుడు, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, కృష్ణమూర్తి యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్, ఆర్డీవో మహేష్, వామపిడి విజయేంద్ర ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ నారాయణ స్వామి, పలు గ్రామాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శింగనమల నియోజకవర్గం సమస్యలపై ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అధిక వర్షపాతం నమోదైనప్పుడు శింగనమల చెరువు మరవకొమ్మ వద్ద వరద నీరు నెలలు కొద్ది పారడంతో రాకపోకలు నిలిచి పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మరవకొమ్మ నుండి గ్రామం వరకు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని యల్లనూరు, పుట్లూరు, నార్పల, గార్లదిన్నె మండలాలలో దాదాపు 39 వేల ఎకరాలలో సినీ పంటను సాగు చేస్తున్నారని వాటికి సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్ని యువగళం పాదయాత్ర 800 కిలోమీటర్ల మైలురాయి ఆవిష్కరణ సందర్భంగా నారా లోకేష్ మర్తాడు గ్రామంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరవకొమ్మ బ్రిడ్జ్ కు మరియు మర్తాడు ప్రాసెసింగ్ యూనిట్కు సంబంధించిన సహాయ సహకారాలు,నిధులు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే శ్రావణి శ్రీ విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ప్రజాదర్బార్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం మేజర్ న్యూస్ : ప్రజాదర్బార్"లో ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక %�డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని మంత్రి నిర్వహించి ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు మడకశిర నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మంత్రి దృష్టికి పలువురు నాయకులు, ప్రజలు పలు రకాల సమస్యలను తీసుకురాగా, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మా బిడ్డను బతికించండి..



**-ఊపిరితిత్తుల వ్యాధితో 3ఏళ్ల చిన్నారి నరకయాతన**
**-చేనేత ప్రముఖులు సంధారాఘవ సహకారంతో...**
**-మంత్రిసత్యకుమార్, పరిటాల శ్రీరాంను కలిసిన తల్లిదండ్రులు**
**-సత్యవేమే సిమ్స్ ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్లు**
**-ఇల్లు సైతం అమ్మేసి వైద్యం కోసం ఖర్చు చేసిన తొలగని జబ్బు**
**-ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు**
**-రూ.50వేలు ఆర్థికసాయం**
**అందజేసిన చేనేత ప్రముఖులు సందారాఘవ**

**ధర్మవరం మేజర్ న్యూస్:** వారిది నిరుపేద కుటుంబం. మెకానిక్ పనిచేసుకుంటూ ఉన్నంతలో భార్యబిడ్డలతో సంతోషంగా గడుపుతున్న తరుణంలో ఆకుటుంబంలో ఒకసారిగా వారి సంతోషం ఆవిరైపోయింది. అంతే ఆ కుటుంబంలో నీలిమబ్బులు నిండుకున్నాయి. ఆ తల్లిదండ్రులు ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వగా అందులో మూడేళ్ల చిన్నారికి భయంకరమైన వ్యాధి అనే మాట వినగానే ఆ తల్లిదం డ్రులు నోట మాటరాలేదు. ఎలాగైన తమ బిడ్డకు సోకిన ఊపిరితిత్తుల వ్యాది బారిన రక్షించుకోవడానికి చేతిలో ఉన్న డబ్బుతోపాటు ఇంటిని సైతం తాకట్టు పెట్టి బిడ్డ వైద్యం కోసం ఖర్చు చేశారు. ఉన్న డబ్బులంతా వైద్యం కోసం ఖర్చు పెట్టి
చేతిలా ఉన్న డబ్బుతో పాటు ఇంటిని సైతం తాకట్టు పెట్టి బిడ్డ వైద్యం కోసం ఖర్చు చేశారు. ఉన్న డబ్బులంతా వైద్యం కోసం ఖర్చు పెట్టి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు ధర్మవరం పట్టణం సత్యసాయినగర్కు చెందిన బిందు. అనిల్ కుమార్ రెడ్డి దంపతులు.

అనిల్ కుమార్రెడ్డి, బిందు దంపతులకు మూడేళ్ల మోక్షితశ్రీ, ఒకటిన్నరసంవత్సరం కుమారుడు ఉన్నారు. అనిల్కుమార్రెడ్డి బైకు మెకానిక్ పనిచేసుకుంటూ చాలీచాలని జీవనం కొనసాగిస్తున్నాడు. మూడేళ్ల చిన్నారి మోక్షితశ్రీ కి భయంకరమైన ఊపరితిత్తుల వ్యాధి అనే పెద్ద జబ్బు సోకింది. ఈనెల 8వతేదీన మోక్షితశ్రీ ఉన్నఫలంగా ఆనారోగ్యానికి గురికావడంతో అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ చిన్నారి పరిస్థితిని గ్రహించిన ఆస్పత్రి డాక్టర్లు బెంగుళూర్ రెఫర్ చేశారు. దీంతో ఆతల్లిదండ్రులు మోక్షితశ్రీని బెంగుళూరుకు తీసుకెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించగా ఏఆర్డిఎస్ అనే జబ్బు వల్ల ఊపిరితిత్తులలో సోకి తద్వారా ఆక్సిజన్ రక్తంలోకి కలవకుండా ఇబ్బందికిగురిచేసే పరిస్థితి ఏర్పడిందని, ఇందుకోసం ఎకో వైద్యం చేయాల్సి ఉంటుందని అక్కడి వైద్యులు సూచించారు. వీటికి దాదాపు రూ.15 లక్షల దాకా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పినట్టు తల్లిదండ్రులు తెలిపారు. ఈ భయం కరమైన వ్యాధి అని తెలుసుకోవడానికి ఉన్న ఇంటిని తాకట్టుపెట్టి ఖర్చుచేయడమేకాకుండా ఆది చాలక మరింత అప్పు చేసి వైద్యం చేయించారు.
ప్రస్తుతం వారి వద్ద చిల్లీగవ్వ లేదు.బెంగుళూర్లో వైద్యం చేయించాలంటే ఒక్కో రోజుకు రూ.1.50 లక్ష దాకా ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. రోజుకు అంత డబ్బులు చెల్లించుకోలేని స్థితిలో దేవుడేదిక్కు అంటూ మా చిన్నారిని ఇంటికి తీసుకొచ్చామని తండ్రి అనిల్ కుమార్రెడ్డి పేర్కొన్నారు. మూడేళ్ల చిన్నారికి పెద్ద జబ్బు చేసిందన్న విషయాన్ని తెలుసుకున్న చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ జబ్బు చేసిన చిన్నారి పరిస్థితిని చూసి చలించిపోయారు. ఆ చిన్నారితో పాటు తల్లిదండ్రులను వెంట పెట్టుకుని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ల దృష్టికితీసుకెళ్లారు. ఆ చిన్నారి పడుతున్న ఆక్రందనకు చలించి పోయిన సత్యకుమార్, పరిటాలశ్రీరామ్ లు తిరుపతిలోని సిమ్స్ ఆస్పత్రి వైద్యులను పోన్లో సంప్రదించి ఊపిరితిత్తుల వ్యాధితో బాదపడుతున్న చిన్నారికి సరైన వైద్యం చేసి బతికించాలని ఆదేశించారు. తిరుపతి సిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లడానికి తల్లిదండ్రుల వద్ద డబ్బులు లేకపోవడంతో సందా రాఘవ తనవంతు సహాయంగా రూ.50వేలు అందించి హుటా హుటీన ప్రత్యేక అంబులెన్స్ లో తరలించారు.

**ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు: -**

చిన్నారిని ఎలాగైనా కాపాడాలని ఓ వైపు తల్లిదండ్రులతో పాటు మంత్రిసత్యకుమార్, పరిటాలశ్రీరామ్, సంధారాఘవలు తమవంతు కృషిచేయడంపట్ల ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలపగా తిరుపతిలో సీమ్స్ ఆస్పత్రిలో తరలించినప్పటికి అక్కడ కూడా చిన్నారి వైద్యం కోసం కొంత మేర చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందోనన్న ఆందోళన ఆ తల్లిదండ్రులలో ఏర్పడింది. తోటి బిడ్డగా మానవతాదృక్పథంతో మాబిడ్డకు ప్రాణబిక్ష పెట్టండంటూ ఆ తల్లిదండ్రులు పలువురు దాతలను వేడుకుంటున్న తీరు పలువురిని కలచివేస్తోంది. ప్రతి ఒక్కరు తమవంతు సహాయం చేసి మా బిడ్డకు సోకిన జబ్బు నుంచి ఆరోగ్యవంతురాలుగా తీసుకురావడానికి మీ అందరి సహకారంతోపాటు మీ దీవెనలు అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆర్థిక అందించాలనుకున్న మానవత్వ ంగల దాతలు 8985597913 హనుమంతరెడ్డి నెం బరు పోన్పే కానీ సంప్రదించి కానీ ఆర్థిక సాయంతో కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వీర మరణం పొందిన జవాన్‌కు ఘన నివాళులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలంలోని పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొడవటి కంటి రాజేష్ చతిస్గడ్ లోని మిజాపూర్ లో ఇండో టిబిటన్ బోర్డర్ పోలీస్ లో జవాన్గా పనిచేస్తున్నారు. ఈ నెల 19వ తేదీన నక్సల్స్ అమర్చిన మైనింగ్ బాంబ్ పేలి వారు మరణించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాండురంగ వీధిలో గల ఆదర్శ గ్రీన్ పార్క్ సైనిక స్తూపం దగ్గర మాజీ సైనికులు తోపాటు ఆదర్శ సేవా సంఘం తరపున అధ్యక్షులు భీమిశెట్టి కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నా ప్రకాష్, కార్యదర్శి గుద్దిటి నాగార్జున, మారుతి, నాగభూషణ, తదితరులు రాజేష్కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వీర జవాన్ రాజేష్ మృతి బాధాకరమని, అయినా దేశం కోసం తన ప్రాణాలు వడ్డీన మహనీయుడని వారు తెలిపారు. వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు. ఈ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలిపారు.

# చెడు వ్యసనాలకు బానిస కాకండి..

## నేరాలకు పాల్పడకండి

**-వలస కార్మికులకు అవగాహన కల్పించిన డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ బోయశేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జీవనోపాదికోసం వలస వచ్చి కార్మికులు చెడు వ్యాసనాలకు బానిసలుగా మరి నేరలకు పాల్పడకండి అని డియస్పి వెంకటేశ్వర్లు, సిఐ బోయ శేఖర్ లు అన్నారు. పెనుకొండ పాలసముద్రం గోరంట్ల తదితర పరిసర ప్రాంతాలలో గల వివిధ పరిశ్రమలు అలాగే రోడ్డు పనులు, వివిధ రకాల వలస కూలీలు చెడు వ్యసనాలు వల్ల నేరలకు చేస్తే కలిగే నష్టాలపై అవగానా కల్పించారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చి గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రాంతంలో గల కుబేర హిల్స్ లో అద్దెలకు ఉంటూ ఉద్యోగాలు చేసుకుంటున్నారని వారిని పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఇలాంటి నేరాలకు పాల్పడవద్దని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం గుట్కా గంజాయి డ్రగ్స్ తదితర చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా పనులు చేసుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్ల వల్ల నేరాలకు పాల్పడితే జీవితాలు నాశనం అవుతాయని ఎవరు ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని అప్రమత్తంగా ఉండాలన్నారు ఎవరైనా కొత్త వ్యక్తులు నేరాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా కార్మికులకు మంజూరు అవుతున్న ఇన్సూరెన్స్ తదితర వాటికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీఐ బోయ శేఖర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పిస్తాం

## - గరికపల్లెలో 15 లక్షలతో అప్రోచ్ సిమెంట్ రోడ్డు పనులకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందికుంట




తలుపుల, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 125 రోజులు అవుతోందని, ఈ నాలుగు నెలల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని ఓబులరెడ్డిపల్లి పంచాయతీ గరికపల్లి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బి.రామిరెడ్డి పొలం నుంచి గంజివారిపల్లి రోడ్డు వరకు రూ.15 లక్షలతో అప్రోచ్ సిమెంట్ రోడ్డు శంకు స్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మెగా డీఎస్సీ తో పాటు, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి యువ తకు ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిం చినట్లు తెలిపారు. అందులో భాగంగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకై నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పారిశ్రామిక వాడను నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాలకు హంద్రీనీవా జలాలు రావడంలేదని, తలుపుల మండలం లో తాగునీటి సమస్య ఉందని, హంద్రీనీవా మెయిన్ కాలవను పూర్తిచేసి తలుపుల మండలానికి హంద్రీనీవా నీటిని తీసుకొస్తామని తెలిపారు. అలాగే గాండ్లపెంట మండలానికి సైతం ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా జలాలు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని, దీపావళి పండుగ సందర్భంగా మహిళల కు ఇచ్చిన ఉచిత సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో తలుపుల మండల నాయకులు, కార్య కర్తలు, అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగు ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

**-అధ్యక్షులు బి. జయసింహా,**
**కార్యదర్శి డి. నాగభూషణ,**
**కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని అధ్యక్షులు బి. జయసింహా, కార్యదర్శి డి. నాగభూషణ, కోశాధికారి వై. సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ముఖ్య అతిథిగా రోటరీ సత్యసాయి జోన్ అసిస్టెంట్ గవర్నర్ ప్రభాకర్ విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంతత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. శిబిరానికి వచ్చిన వారందరికీ వైద్య చికిత్సలతో పాటు, ఎంపికైన వారికి ఉచిత రవాణా, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచిత అద్దాలు పంపిణీ చేయబడునని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పివి. రమణారెడ్డి, కీర్తిశేషులు అనసూయమ్మ జ్ఞాపకార్థం కుమారులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుష్మాలు వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఈ శిబిరంలో 84 మంది కంటి చికిత్సలకు రాగా అందులో 63 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరంలోని మెంటల్ ఛాలెంజెడ్ పిల్లలకు ఫిజికల్ అండ్ మెంటల్ డెవలప్మెంట్ కోసం 6000 రూపాయలు విలువచేసే కిట్టును భారతికు అసిస్టెంట్ గవర్నర్ ద్వారా అందజేయడం జరిగింది అని తెలిపారు. కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా రోగులకు తెలపడం జరిగిందని క్యాంపు చైర్మన్గా శ్రీనివాసుల రెడ్డి వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, సభ్యులు సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు, రమేష్ బాబు, కృష్ణమూర్తి, మనోహర్ గుప్తా, శివయ్య, రామకృష్ణ, కొండయ్య, బివి. వెంకటచలాం తదితరులు పాల్గొన్నారు.

# అనంత కీర్తిని ప్రపంచ స్థాయికి తీర్చిదిద్దండి

**– అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయికి ఖ్యాతించేలా క్రీడాకారులు తమ సత్తాను చాటాలని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పిలుపునిచ్చారు. ఈనెల 17వ తేదీన కర్నూలు నగర కేంద్రంలోని క్రీడో పాఠశాలలో నిర్వహించిన రాపిడ్ రాష్ట్రస్థాయి ఓపెన్ టోర్నమెంట్లో అనంతపురం నగరంలోని సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ కి చెందిన వెరీడియన్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు అండర్ 07 విభాగంలో మహేశ్వర రెడ్డి (3 వ తరగతి) రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం, అండర్ 11 విభాగంలో లక్ష్మీ ప్రణతి (6వ తరగతి) నాలుగవ స్థానాన్ని కైవసం చేసుకోవడం జిల్లాకే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన క్రీడాకారులను అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ కోచ్ హుస్సేన్ ఖాన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు వారు సాధించిన విజయాలే వారిని ప్రపంచానికి పరిచయం చేస్తాయన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన క్రీడాకారులు అన్ని రంగాలలోనూ అత్యుత్తమంగా రాణిస్తున్నారని ఆయన తెలియజేశారు. అనంత కు చెందిన క్రీడాకారులు



ప్రపంచ స్థాయిలో తమ సత్తాను చాటాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు మరింత మెరుగైన మెలుకువలు నేర్పి వారిని అత్యుత్తమ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. రానున్న కాలంలో క్రీడాకారులదే అత్యుత్తమ పాత్ర అని తెలియజేశారు. నేడు క్రీడారంగంలో జిల్లాకు చెందిన క్రీడాకారులు అత్యుత్తమంగా రాణిస్తున్నారు. వారికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను నగర మేయర్ తో పాటు, వెరిడియన్ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధ క్రీడాకారుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# హయ్యర్ పెన్షన్ల సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** హయ్యర్ పెన్షన్ల సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలని ఎస్ .డబ్ల్యూ. ఎఫ్ .రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జిలాన్ భాష సిఐటియు జిల్లా కార్యదర్శి బి ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. వారు ఆదివారం పుట్టపర్తి డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా పుట్టపర్తి ఆర్టిసి గ్యారేజీ లో పనిచేసే కాంటాక్ట్ కార్మికులతో వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు అమలు నేపథ్యంలో ఉత్పన్నమవుతున్న సమస్యలపై ఎస్ డబ్ల్యూ ఎఫ్ నిరంతరం ఆందోళన పోరాటం చేస్తున్నదన్నారు. ఈకేవైసీ సమస్యలు కొన్ని పరిష్కరించబడనవనీ వేగవంతంగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పు అమలు నేపథ్యంలో వస్తున్న సమస్యలపై పోరాడుతున్న ఏపీఎస్ఆర్టీసీగా ఉన్న సమయంలో హైయర్ పెన్షన్ కు ఆప్షన్ ఇచ్చి 1996 నుండి 2014 మధ్య పూర్తి జీతం పై ఈపీఎస్ కు నిధులు చెల్లించి తిరస్కరించబడిన 8934 మంది వద్ద నిధులు రికవరీ చేసిన డబ్బులను వడ్డీతో సహ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ చెల్లింపు లెక్కింపులో అన్యాయమైన ధమాస పద్ధతి రద్దు చేసి చట్ట ప్రకారం హయ్యర్ పెన్షన్ను చెల్లించాలన్నారు. స్కీం నుండి ఎగ్జిట్ అవుతున్న వారి ఆధారంగా డిమాండ్ నోటీసులు జారీ చేయాలి తప్ప రాండమ్ గా పంపకూడదన్నారు. పిఎఫ్ ఈపీఎస్ ఈడీఎల్ ఐఎఫ్ నిధులను 1800 కోట్లు ఆర్టీసీ యాజమాన్యం వాడుకున్నదనీ వాటిని సత్వరమే పిఎఫ్ ట్రస్టుకు జమ చేసేలా చూసి తక్షణమే ఈ డి ఎల్ ఐ ఎఫ్ కు



చెల్లించాల్సిన 300 కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కేవైసీ కాలేదని బ్యాన్ చేసిన 1400 మంది కేసులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది భారంగా పాలకులు భావిస్తున్నారనీఅందుకే హయ్యర్ పెన్షన్లు ముందుకు తెచ్చి 40% పెన్షన్ లో కోత పెడుతున్నారనీ మొదట ఎఫ్ పి ఎస్ ,ఈపీఎస్ ఎన్పీఎస్, ఇప్పుడు యుపిఎస్ అనే పేరుతో సామాజిక భద్రతపై కేంద్ర ప్రభుత్వం కూడా దాడి చేస్తున్నది అందుకని కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై , యాజమాన్యం ఇచ్చిన హామీలను నిర్దిష్ట కాల పరిమితిలో అమలు చేయకపోతే కార్మికులు జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకు నేందుకు సామాజిక భద్రత కోసం పోరాటానికి కార్మికుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ జిల్లా అధ్యక్షులు యాకూబ్ ఖాన్ గ్యారేజీ లో పనిచేసే ఉద్యోగులు ఎంహెచ్ బాబు, ఈ మోహన్, భాష, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను అమలుపరచాలి

**– ఆల్ ఇండియా బీఎస్పీ డిమాండ్**



**మడకశిర, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో తుమకూరు జిల్లా అధ్యక్షుడు భరత్ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. స్థానిక పట్టణంలోని ఆదివారం డి ఎచ్ పి ఎస్ అధ్యక్షుడు హనుమంత్ ఆధ్వర్యంలో డిహెచ్ పిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, బీఎస్పీ తుమ కూరు జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు పరుచుటకు ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఎనుమల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కృషి చేయాలని వారు కోరారు. ఆగస్టు నెల ఒకటవ తేదీన, 7మందితో కూడిన ధర్మాసనం 6మంది న్యాయమూర్తులు ఎస్సీ వర్గీకరణ కు సానుకూలం గా తీర్పు నివ్వడం పట్ల యావత్ మాదిగ జాతి ఉప కులాల ప్రజలు హర్షంవ్యక్తం చేశారని వారు తెలిపారు. అనంతరం ఈ తీర్పును సవాలు చేస్తూ, మాల సోదరులు మళ్ళీ సుప్రీం కోర్టు ను సంప్రదించారని కానీ సుప్రీం కోర్టు వీరి పిటిషన్లను తోసిపుచ్చిన విషయం తెలిసిందేనని వారు గుర్తు చేశారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇరువురు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు పరుస్తామని ప్రగల్భాలు పలికారని , కానీ ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణను పట్టించుకున్న పాపాన పోలేదని వారు అసహన వ్యక్తం చేశారు. గత30 ఏళ్ల మాదిగ సోదరుల పోరాటాలు వృధా కాకూడదనే కృతనిశ్చయంతో ఎస్సీ వర్గీకరణ ను సాధించుటకై మాదిగ సోదరులు పోరాటాలు చేస్తున్నారని వారు తెలిపారు. గత 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణను ఏ విధంగా అమలుపరిచారో అదేవిధంగా ప్రస్తుతం అమలుపరచాలని బిఎస్పి పార్టీ తుమకూరు జిల్లా అధ్యక్షుడు భరత్ కుమార్ మరియు బిహెచ్ పి ఎస్ అధ్యక్షుడు హనుమంతు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజనప్ప , అంజి, రామాంజి,చందు, మఠం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాబా అవతరణ వేడుకలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాకు ప్రపంచ పటంలో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపుచేసినటువంటి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా అవతార వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టమని వారి కి సమకాలీకులుగా ఉంటూ వారి దర్శనం భాగ్యం మనందరి అదృష్టమని లిసాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు. ఈ దినం స్వామివారి అవతార ప్రకటన వేడుకలు సందర్భంగా లిప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉచిత కంటి వైద్యం శిబిరం వద్ద వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లి1960 సంవత్సరం అక్టోబర్ 20 తేదీన ఉరవకొండ పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తన అవతార ప్రకటన చేశారనిలిఅనంతరం అక్కడి నుండి వెళ్లి పుట్టపర్తి కేంద్రంగా ఎన్నో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టపర్తికి అంతర్జాతీయ స్థాయిని తీసుకొచ్చారని వారి మార్గంలోని వారి స్ఫూర్తిగా చేస్తూ ఈరోజు కోట్లాదిమంది సాయి భక్తులు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో స్థానిక కూడా కొంత సేవా భాగ్యం కలిగిందని అది తన నా పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర వైద్య విద్యార్థి విగ్నేష్ రమణ లత వీరేష్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈనెల 24 తేదీ గురువారం అందులకు వివాహం జరిపిస్తున్నామని ఆయన తెలిపారు.

# పిడుగుపడి రైతు, పాడి ఆవు మృతి

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని పోచనపల్లి లో పిడుగు పడి లక్ష్మయ్య (65) అనే రైతు, అతని పాడి ఆవు మృతి.శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మండలం పోచనపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లోకి లక్ష్మయ్య అనే రైతు తన పాడి అవును మేత కోసం గ్రామ సమీప పోలాల్లోకి తీసుకెళ్లి మేపుకొని తిరిగి వస్తుండగా ఉరుము మెరుపులతో కూడిన బారి వర్షం కురుస్తుండడంతో వేప చెట్టు కింద తల దాచుకొని ఉండగా ఒకసారి గా పిడుగు పడి అక్కడికక్కడే రైతు లక్ష్మయ్య అతనితో పాటు పాడి ఆవు కూడా మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.



# అనంతపురము రూరల్ సీఐకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండల సీఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్ను స్థానిక పోలీస్ స్టేషన్లో టిడిపి, ఏపీ ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఆదివారం పుష్పగుచ్ఛాలు అందచేసి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రూరల్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, సమస్యలపై పోలీసు స్టేషన్కు ప్రజలకు సత్వరమే న్యాయం చేసి, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుని ప్రశాంత వాతావరణం కల్పించేలా చూడాలని సీఐను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.చిన్న పెద్దన్న,రాప్తాడు నియోజవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కురుగుంట నారాయణస్వామి,ఏపీ ఎమ్మార్పీఎస్.రాయలసీమ జిల్లా అధ్యక్షులు . యు రమణ,ఎమ్మార్పీఎస్ నాయకులు, పుష్ప రాజ్, రామకృష్ణ,పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.



# చేతి వృత్తిదారుల ధర్నాను జయప్రదం చేయండి

**– ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సి.లింగమయ్య**

అనంతపురం మేజర్ న్యూస్: ఈనెల 22న చేతి వృత్తిదారుల సమాఖ్య ధర్నాను జయప్రదం చేయాలని అనంత నగరంలో నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య చేతివృత్తిదారులకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేతివృత్తిదారుల సమస్య పరిష్కారం కోసం మంగళవారం బీసీ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాని జయప్రదం చేయాలని నాయి బ్రాహ్మణ సోదరులందరికీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, నగర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, నగర నాయకులు ఈశ్వరయ్య, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టరాదు

## -ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్




**హిందూపురం మేజర్ న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసేంతవరకు రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్ట రాదని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హిందూపురంలో శ్రీ సత్య సాయి జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య అత్యవసర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండారు శంకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ల విధానంతోనే ఉద్యోగ నియమాకలు చేపడితే మాదిగ, ఉప కులాలు మళ్ళీ తీవ్రంగా నష్టపోతాయన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తక్షణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తేనే మాదిగ, ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టో లోనూ, ఎన్నికల ప్రచార సభల్లోనూ తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ తక్షణం అమలు చేయాలన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేసి, ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం చేస్తానని మాదిగలకు ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకుంటారని మాదిగలు ఎదురు చూస్తున్నారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే అమలు చేసుకోవచ్చని రెండు నెలల కిందట సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంకా ముందుకు అడుగు పడలేదని మాదిగలు బాధపడుతున్నారన్నారు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు పై మాదిగలకు గౌరవం, నమ్మకం ఉన్నాయని తెలియజేస్తున్నామన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. మందకృష్ణ మాదిగ ఆలోచన ప్రకారం రాష్ట్రంలోని ప్రతి మాదిగ ఉద్యోగి..ఒక మాదిగ బిడ్డను దత్తత తీసుకొని తమ సొంత పిల్లలతో సమానంగా చదివించగలిగితే జాతి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి మాదిగ పల్లెలోనూ దండోరా జెండాలు ఆవిష్కరించాలన్నారు. మాదిగలకు ఆత్మ గౌరవాన్ని, రక్షణను ఇచ్చేది దండోరా ఉద్యమమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయడం ద్వారా అన్ని జిల్లాల్లోని అన్ని ఎస్సీ ఉపకులాలకు సమాన వాటా దక్కుతుందన్నారు. జిల్లాల వారీగా జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే తూర్పుగోదావరి, చిత్తూరు జిల్లాల్లోని మాలలకే కాకుండా అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని మాదిగలకు కూడా తగిన వాటా దక్కుతుందన్నారు. తద్వారా అనంతపురం జిల్లాలో మాదిగలకు 12 శాతం విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు దక్కుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉలవల నాగరాజు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు , జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాము , అనంతపురం జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ , జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కే.పీ.నాగేష్ , హిందూపురం ఎం ఈ ఎఫ్ నియోజక వర్గం అధ్యక్షులు అంజనా మూర్తి , వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందప్ప , అదనపు ప్రధాన కార్యదర్శి కిష్టప్ప , మడకశిర ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు రంగనాథ్ , పెనుకొండ నేతలు పోతులయ్య , గోవిందు , ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యంవద్దు

## - జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కేశవ్ కుమార్‌గౌడ్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థినిలకు మెను ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం, కూరలు అందించడంలో వార్డెన్లు నిర్లక్ష్యం వీడాలని జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కేశవకుమర్‌గౌడ్ డిమాండ్ చేశారు. నగరంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన్న బీసీ బాలుర కళాశాల హాస్టల్‌ను కేశవ్‌కుమర్‌గౌడ్ ఆదివారం మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న చికెన్ బిర్యాణిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో హాస్టల్లో నాణ్యమైన భోజనం, కూరగాయలు, ఆకుకూరలతో కూడిన కూరలు రుచికరంగా వడ్డిస్తున్నారో లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కేశవ్ కుమర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులే అత్యధికంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్నారని.... వార్డెన్లు ఇక్కడ ఉంటున్న పిల్లలు తమ సొంత పిల్లలుగా భావించి ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యతో కూడిన ఆహారం అందించాల్సి ఉందన్నారు. ఇటీవల వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే మెనులో నాణ్యత లోపించిందని.... పప్పు, రసం, తదితర కూరలల్లో నాశిరకంగా వండుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు కూడా వసతి గృహాలను రెగ్యులర్‌గా తనిఖీలు నిర్వహించి వార్డెన్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వసతి గృహాల్లో కూడా పరిశుభ్రత పాటించాలని, మౌళిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడానికి నిధులు విడుదల చేయాలని కేశవ్‌కుమర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు బాలు యాదవ్,పృథ్వీ,రంజిత్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదనపై పెట్టిన శ్రద్ధ జిల్లా రైతాంగ సమస్యలపై ఏది?

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులంతా ఎన్నికల్లో ఖర్చుపెట్టిన మొత్తాన్ని రాబట్టుకోవడం, ఇసుక, మద్యం ద్వారా ఆదాయం పెంచుకోవడంపై చూపుతున్న శ్రద్ధ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న బాధలను పట్టించుకోవడం లేదని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు వై.వెంకటరామిరెడ్డి విమర్శించారు. ఆదివారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాష్టంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 18 లక్షల నుంచి 20 లక్షల ఎకరాల్లో పంటల సాగు ఉంటే వేరుశనగ మాత్రమే 15 లక్షల ఎకరాల వరకు సాగయ్యేదని తెలిపారు. కాలక్రమంలో అది కాస్తా తగ్గుతూ వస్తోందని, ఈ ఏడాది 6 లక్షల ఎకరాల్లో మాత్రమే వేరుశనగ సాగు చేస్తే దిగుబడి రాలేదని అన్నారు. ఇటివల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోలోనూ జెడ్పీటీసీలు, ఎంపీపీలు తమ ప్రాంతాల్లోని రైతాంగాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారన్నారు. హంద్రీనీవా, తుంగ్రభద్ర ద్వారా నీటిని సక్రమంగా తీసుకురాలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్ఎల్సీ ద్వారా 14 టీఎంసీలపైన నీరు వచ్చిందని చెబుతున్నా ఏ డిస్ట్రిబ్యూటరీకి ఎంత ఇచ్చారో లెక్కలు లేవన్నారు.

7 నుంచి 8 టీఎంసీలకే లెక్కలు చెబుతున్నారని, మిగిలిన నీరు ఎక్కడ వాడోరో తెలియజేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా? అని ప్రశ్నించారు. జిల్లా రైతాంగం కష్టాల్లో ఉంటే ప్రజాప్రతినిధులంతా ఒక సమావేశం పెట్టుకుని ఆదుకునే ప్రణాళిక రూపొందించుకోకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, జిల్లా పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని తాము భావించామని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లా రైతాంగం తరపున కలిసి వచ్చే పార్టీలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుందని స్పష్టం చేశారు

# వైభవంగా భగవాన్ సత్యసాయి బాబా అవతార దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి "అవతార దినోత్సవం"పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్య సాయి రథోత్సవం" కొల్లాపూర్ లక్ష్మి అమ్మవారి ఆలయం నుండి చిన్న మార్కెట్ మెయిన్ బజార్ మీదుగా బెంగళూరు రోడ్డు, పాండురంగ నగర్ మీదుగా సాయి సదన్ భవన్ వరకు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర, జిల్లా సమితి సమన్వయకర్తలు, బాల వికాస్ చిన్నారులు, గురువులు సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రక్త దాతలే ప్రాణదాతలు..

## - జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని ఆసుపత్రిలో జీనత్ అనే గోరంట్లకు చెందిన మహిళకు శస్త్ర చికిత్సకు ఓపాజిటివ్ రక్తం దొరకక ఇబ్బంది ఇబ్బంది పడుతుంటే ఈ విషయం టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ దృష్టికి వస్తే టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ షబ్బీర్ రక్తదాత లను సంప్రదించి సహకారం అందించారు. టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘ సభ్యులు షేక్ శావలీ వసీమ్ ప్రయివేటు బ్లడ్ బ్యాంకు లో రక్త దానం చేశారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో తలసీమియా వ్యాధితో బాధపడుతుండగా భారతదేశంలో మూడు కోట్ల యాభై లక్షల మంది తలసీమియా మహమ్మారితో బాధ పడుతున్నారని ప్రతి 20రోజులకు రక్తం దాతల ద్వారా దొరకక పోతే మరణమే శరణ్యమని ప్రతి 18సంవత్సరాలనుండి 65సంవత్సరాల ఆరోగ్యవంతులు బ్లడ్ బ్యాంక్ రక్త నిధి కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తదానం చేసి కోట్లాది తలసీమియా బాధితుల కు ప్రాణదానం చేయవలసిన బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛందంగా రక్తనిధి వెళ్లి రక్త దానం చేస్తూ రక్తదానాన్ని వ్యసనంగా మార్చుకోవాలని అన్నారు. కుల మతాలకు వర్గ వర్ణాలకు అతీతంగా అనునిత్యం అత్యవసర సమయాల్లో టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం దాదాపు 1200మంది దాతలతో అత్యవసర సమయాల్లో సహకరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిప్పు సుల్తాన్, రక్తదాన సంఘం నాయకులు నిసార్ అహ్మద్, జమీర్, బిలాల్, అమీన్, మానవ హక్కుల సంఘం రఫీక్, డీసీ జబీ ఫాజిల్, షఫీ తదితరులు పాల్గొని రక్తదాతను అభినందించారు.

# బిజెపి చెంతకు చేరిన ఈడిగ ఆదిమూర్తి కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాదు

## - డిసిసి అధ్యక్షుడు ఎంహెచ్ ఇనాయతుల్లా వెల్లడి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల ధర్మవరంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సమక్షంలో బిజెపి చెంతకు చేరిన ఈడిగ ఆదిమూర్తి కాంగ్రెస్ పార్టీ కానేకాదని సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు ఎంహెచ్ ఇనాయతుల్లా ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆదిమూర్తి సాధారణ ఎన్నిక ముందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హిందూపురం పర్యటనలో భాగంగా ఆంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొన్న విషయం ప్రజలకు తెలుసునన్నారు. అది మరచిన ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి బిజేపి తీర్థం పుచ్చుకున్నానని చెప్పుకోవడం సరికాదని నాయకులు ఒక పార్టీ నుండి వేరే పార్టీలలో చేరడం వారీ వారీ జన్మ హక్కు అని అయితే విలువలు మరువకూడదని ఇనాయతుల్లా హితబోధ చేశారు. ఆదిముర్తిని కాంగ్రెస్ పార్టీ అదేసాను సారం ఆ రోజే కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరుగిందని పేర్కొన్నారు.

# గిరిజన గ్రామాల్లో వైద్య సదుపాయాలు కల్పించండి

## - జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వర్షాకాలం తీవ్రత ఎక్కువ ఉండటంతో గిరిజన గ్రామాల్లోని చాలా తండాలలో గిరిజనులు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రభుత్వం స్పందించి వైద్య శిబిరాలు నిర్వహించాలని, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివ శకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం వర్షాల వల్ల గిరిజన తండాలకు రాకపోకల వల్ల ఆసుపత్రికి వెళ్లాలన్న సరైన రహదారులు లేక చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, సమయానికి 108 లో కూడా గ్రామాలకు రాలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించి రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలకు తండాలకు ప్రత్యేక హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని అలాగే చాలా తండాల్లో ముసలి వాళ్లు, గర్భిణి స్త్రీలు ఎక్కువగా అనారోగ్యం పాలవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గిరిజన గ్రామాలకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటుచేసి వారికి కావలసినటువంటి ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డాక్టర్ సామ్రాట్ కెబి మధుకు ఘనంగా ఆత్మీయ సన్మానం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కె5 టివి ఛానల్ సిఓ అంజి మరియు సినీ డైరెక్టర్ సాయిపవన్ ల అధ్యక్షతన అంజి గ్రాఫిక్స్ కార్యాలయంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు లల్యా నాయక్, ఆర్. పి. యస్ వ్యవస్థాపక అధ్యక్షులు సి శ్రీరాములు ముఖ్య అథితులుగా హాజరై డాక్టర్ సామ్రాట్ కే. బి. మధుకు 28/9/2024 తమిళనాడు రాష్ట్రములో అమెరికన్ విస్ డమ్ పీస్ యూనివార్సిటీ వారు డా సామ్రాట్ కెబి మధు వివిధ రంగాలలో నిర్వహించిన సోషల్ సర్వీస్ లను గుర్తించి డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఐతే డా సామ్రాట్ మధు జన చైతన్య స్రవంతి (జె.సి.యస్) సంస్థను ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాలకోసం కార్మికులు, కర్శకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యవసాయ కూలీ లు, బ్యాకు సబ్ సిడి రుణాలు, కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి డా సామ్రాట్ మధు, అలాగే మానవ సేవయే మాధవ సేవ అని తలంచి నిరంతరం ప్రజా సమస్యలపై పోరడుతూ, అధికారుల అలసత్వాన్ని గద్దిస్తూ సమాచార హక్కు చట్టం పై ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రశ్నించే తత్వాన్ని మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగినా వాటిని అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లి న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటం చేసి శ్రమిస్తున్న నాయకుడు డా. సామ్రాట్ మధు అని వారికీ గౌరవ డాక్టరెట్ పట్టా ఇచ్చి సత్కరించడం ఆనందదాయకం అన్నారు. అలాగే నవయుగ అంబేద్కర్ మహాజన నేత, యస్సి వర్గీకరణ విజయాల రథ సారథి, సామాజిక ఉద్యమాల పితామహులు, యం.ఆర్.పి.యస్, యం.యస్. పి, వి.హెచ్.పి.యస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉమ్మడి అనంతపురం జిల్లా యువసేన అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా, చిత్తూరు, కర్నూలు జిల్లాల ఇంచార్జ్ గా, రెండు సార్లు కర్ణాటక రాష్ట్ర ఇంచార్జ్ గా, హైదరాబాద్ మలక్ పేట్ ఇంచార్జ్ గా ప్రస్తుతం ఉమ్మడిఅనంతపురం జిల్లా సమన్వయ కర్తగా నిర్వర్తిస్తూనే అనేక సామాజిక కార్యక్రమాలలో నిరంతరం పోరాడుతున్న వ్యకి డా. సామ్రాట్ కే. బి. మధుని తెలియజేస్తూ ఈ శుభ సందర్భంగా కేక్ కట్ చేసి సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్నవారిని గుర్తించి వారికీ అగుర్తింపుకు ఆత్మీయ సత్కార సన్మానం చేసుకోవడం మనందరి కర్తవ్యం అని భావించి ఈ రోజు అంజి గ్రాఫిక్స్ నందు డాక్టర్ సామ్రాట్ మధుని గజమాలతో దుస్ శ్యాలువలతో గౌరవ పట్టా ప్రధానం చేసిన మెమంటో ఫోటోని అందజేసి ఘనంగా సత్కరించు కోవడం జరిగింది. ఈ శుభ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాలను పంచు కోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ పెద్దన్న, ఆర్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ ఆదినారాయణ, రచయిత డా. శివన్న, సమాచార హక్కు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు రాయల్ కొండయ్య, లీగల్ సలహాదారులు లాయర్ యం.సి.బాలన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి టీ సి శేఖర్ పాల్గొన్నారు.

## పి నారాయణపురం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ప్రకటించండి



### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవుని కోరిన పి నారాయణపురం, గ్రామ టిడిపి నాయకులు

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం పి నారాయణపురం గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కలిసి పి నారాయణపురం గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే ఎస్టీ కాలనీకి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలని, అలాగే పి నారాయణపురం గ్రామం నుండి ఎంఎం పల్లి గ్రామం వరకు వీటి రోడ్డు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్, హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగినది. అందుకు మంత్రి పయ్యావుల కేశవ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు అయ్యేలాగా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ నరసింహులు, పి నారాయణపురం, తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు బోయ ఓబుళపతి, బోయ హనుమంతు, జక్కా మధు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జై లక్ష్మన్న, తెలుగు యువత నాయకులు, హరీష్ పవన్ కళ్యాణ్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### గుర్తుకొస్తున్నాయి చిన్ననాటి అల్లరి చిలిపి చేష్టలు

### గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 1996లో పదవతరగతి పాసైన తర్వాత ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంతమం ది ఉంటే మరో కొంతమంది విద్య, ఉపాధి, వివాహం మరియు ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్లి స్థిరపడటం జరిగింది. అయితే 28 సంవత్సరాల క్రితం ఈ పాఠశాల గడిపిన ఆనందకర మైన క్షణాలు మిగిలిన మధురానుభూ తులు, ఆత్మీయ పలకరింపలు, ఉపాధ్యాయుల వాత్సల్యం మరుపురానివి. ఈ 28 సంవత్సరాలలో జీవన పోరాటంలో విద్యా, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు బాధ్యతలలో మునిగితేలిన మనం మన ఊరుకుల పరుగుల జీవితాల్లో ఒక రోజుని మరలా మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొనే అపూర్వ అవకాశం ఈ ఆత్మీయ కలయిక వారి వారి కుటుం బాలతో సహా పాల్గొని ఈ రోజునీ మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకం గా మాలచుకోవాలని కోరుకుంటున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లారెడ్డి అధ్యక్షతన ఆదివారం 1995-96 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక సమ్మేళనం కార్యక్రమాన్ని పాఠశాల ప్రాణాంగంలో సందడిగా నిర్వహించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూలమాలు వేసి శాలువ కప్పి మెమోటాలు అందజేసి ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దైవంతో సమానమని గురువుల్ని నేర్పిన విద్యా ఈరోజు ఇతర రాష్ట్రాల సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, వివిధ ఉద్యోగాలు స్థిరపడి ఎంతో సంతోషం గడుపుతున్నామని తెలిపారు. అనంతరం ఎక్కడెక్కడో ఉన్న వారంతా ఒక చోట చేరుకుని ఎంతో సంతోషంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల ప్రాణంగామంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, పిడి రాజశేఖర్ 1996 సంవత్సరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దస్తగిరి, వెంకటరమణ, వెంకటస్వామి, రామిరెడ్డి, వీరభద్రప్ప, రామకృష్ణ, కమలనాభూడు, గోవిందప్ప, రామకోటి, దస్తగిరి, రత్నమ్మ, కృష్ణయ్యచౌదరి పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు సాంస్కృత కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం విందు భోజన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధర, బాలాజీ, తిమ్మారెడ్డి, ప్రకాష్, శివ, శివయ్య, రఘు, శ్రీనివాసులు, రామాంజనేయులు, హరినాథ్, రాము 1995-96 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జల్లిపల్లి నుండి పీఏబీఆర్ డ్యాంకు రోడ్డు పనులు చేపట్టండి

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవకు జల్లిపల్లి టిడిపి నాయకులు వినతి పత్రం అందజేత



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కోడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామం నుండి వెళ్లే రోడ్డు చాలా అద్వానంగా తయారైందని అనునిత్యం రద్దీగా ఉండే రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని జల్లిపల్లి గ్రామం సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుండి బళ్లారి రోడ్డు జాతీయ రహదారి నుండి జల్లిపల్లి గ్రామం మీదుగా కుర్రకోడు డ్యాం వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా తయారు అయ్యిందని అనునిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని వారు మంత్రి పయ్యావుల కేశవకు తెలియజేశారు. వెంటనే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ సానుకూలంగా స్పందించినట్లు టిడిపి నాయకులు తెలియజేశారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

### కనీస వేతనాల బోర్డు ఏర్పాటు చేయాలి

### - జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక,ఉద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎఐటియుసి గుంతకల్లు మండల సమితి ఆధ్వర్యంలో బిటీ పక్కీరప్ప భవన్లో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు దాటినా ఇంతవరకూ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ముందుకురావడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని శాఖల సమీక్షలతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. పోయిన ప్రభుత్వంలో పేరుకుపోయిన అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా అలానే ఉన్నాయన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చేశామని చెప్పుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు 26 వేల రుపాయలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించారని కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సరెండర్ లీవ్స్, డిఏ లు, ఎపి జిఎల్ఐ బాండ్ల బకాయిల విషయంలో పోయిన ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేయకుండా బకాయిలు విడుదల చేయాలన్నారు. 12 పిఆర్సీ కమిటీ వెంటనే వేసి సరైన పిఆర్సీ ని ప్రకటించాలన్నారు. అవుట్సోర్సింగ్ కార్మికుల ఆప్కాస్ రద్దు చేసి పాత పద్ధతిలోనే దళారుల వ్యవస్థ తీసుకొస్తారని ప్రచారం జరుగుతోందని అలా చేయాల్సివస్తే అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులుగా ఉన్న హమాలీ, అటో, వీధివిక్రయదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టపరిచి పెండింగ్ ఉన్న క్లైములను వెంటనే విడుదల చేయాలన్నారు. శాఖల వారిగా యూనియన్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గుంతకల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఇబ్రహీం, మండల సహాయ కార్యదర్శి నరసయ్య, నాయకులు వాసు, రమేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా అవతార ప్రకటన దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి అవతార ప్రకటన దినోత్సవ వేడుకలను శ్రీ సత్య సాయి సేవా సమితి (సుబ్బదాసు సత్రం) కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబా వారి చిత్రపటాన్ని పట్టణ పురవీధులలో ఊరోగిస్తూ సంకీర్తనలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ భగవాన్ బాబా వేణి 1940వ సంవత్సరం అక్టోబర్ 20వ తేదీన తాను సత్యసాయిబాబా గా ప్రకటించిన రోజు అని వారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థలలో ఈ కార్యక్రమాన్ని సాయి కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ గురువులు, బాలవికాస్ పిల్లలు, జిల్లా బాలవికాస్ ఇన్చార్జ్ ఆదిలక్ష్మి, జిల్లా గ్రామ సేవ ఇన్చార్జ్ శేషాచారి, సమితి పదాధికారులు పాల్గొన్నారు.

# నవంబర్ 27 నుంచి 30 వరకు విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వరాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

- విద్యప్రైవేటీకరణ విద్యకార్పొరేటీకరణ విద్యాకాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలి
- గుంతకల్ పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు కుళాయిస్వామి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49 వ రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరుగుతున్న తరుణంలో ఆదివారం గుంతకల్లు పట్టణంలోని స్థానిక బి.టీ పక్కిరప్పా భవనం నందు ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు రాయుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చినటువంటి హామీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం



వల్ల చాలామంది విద్యార్థులు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు.వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తున్న జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మాట నిలబెట్టుకొని జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై విజయనగరంలో జరుగుతున్న మహాసభలలో సుదీర్ఘంగా నాలుగు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు ఈ మహాసభలు వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వినోద్, వెంకట్ నాయక్, కోశాధికారి అఖిల్ కుమార్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్, శివమని, పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్, పట్టణ నాయకులు హేమంతు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు చేస్తే స్వాగతిస్తాం

- మున్సిపల్ అధికారులు ఇస్తారాజ్యంగా ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు - బాధితులు ఆవేదన

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలో నిబంధన మేరకు రైల్వే రోడ్డు వెడల్పు చేస్తే స్వాగతిస్తాం అయితే మున్సిపల్ అధికారులు ఇష్టరాజ్యాంగ ఆస్తులు ధ్వంసం చేసి తమ కుటుంబాలను వీధుల పాలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైల్వే రోడ్డు విస్తీర్ణ కోసం ఆస్తులు పోగొట్టుకున్న బాధితులు ఆదివారం హిందూపురం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తమ ఆవేదనను వెలిబుచ్చారు.టిడిపి తోపాటు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు చెడ్డ పేరువచ్చే విధంగా రైల్వే రోడ్డు విస్తీర్ణ పేరుతో ఇష్ట రాజ్యాంగ వ్యాపార సమదాయ భవనాలను ధ్వంసం చేసి బాధితులకు నష్టపరుస్తున్నారని టిడిపి సీనియర్ నాయకుడు జేఈ వెంకటస్వామి పేర్కొన్నారు.

ఎన్నో ఏళ్ల నుండి రోడ్డువిస్తీర్ణ కోసం ఎదురుచూస్తున్నారని అయితే టిడిపి ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు చేయడం చాలా సంతోషమన్నారు. గతంలో మున్సిపల్అధికారులు 70 అడుగులకు కొలతలు వేసి ఆ మేరకు బాధితుల అభిప్రాయం మేరకు కొన్ని బిల్డింగులు పగలగొట్టడం జరిగిందన్నారు. అయితే ఇటీవల వచ్చిన మున్సిపల్ కమిషనర్ 70 అడుగుల నుండి80 అడుగులకుపెంచుతూ ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం చేస్తున్నడంతో బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు. వైసిపి మున్సిపల్ కౌన్సిలర్ రోషన్అలీ మాట్లాడుతూ గతమున్సిపల్ కౌన్సిల్లో 70 అడుగుల రోడ్డు వెడల్పు చేయడానికి ఆమోదించడం జరిగిందన్నారు.అయితే ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ ఇష్ట రాజ్యాంగ 70 అడుగుల నుండి 80 అడుగులకు పెంచుతూ ప్రైవేట్ ఆస్తులు



ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.బాధితులకు నష్టపరిహారం,లేదా ఇతర పూచికత్తు బాండ్లు ఇవ్వకుండా వ్యాపారసముదాయ అంగళ్లు ధ్వంసం చేస్తున్నాడంతో బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.బాధితుడు నర్సోజి మాట్లాడుతూ గతంలో అధికారులు చెప్పిన ప్రకారం రోడ్డు వెడల్పు చేస్తే బాగుంటుంది అయితే ఇటీవల వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఇష్టరాజ్యాంగ బిల్డింగులు ధ్వంసం చేయిస్తుండడం తో తీవ్రంగా నష్టపోతున్నామని ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా జెసిబి యంత్రాలతో తనబిల్డింగ్ పగలగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనలు మేరకు నష్టపరిహారం ఇచ్చి రోడ్డు వెడల్పు చేయాలి లేదంటే తమ ఆస్తులు ధ్వంసం అయిన ప్రదేశంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.



# సత్యసాయి బాబా అవతరణ ప్రకటన వేడుకలు

పరిగి మేజర్ న్యూస్ :మండలపరిధిలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా నారాయణ సేవ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పరిగి సమితి సభ్యులు నరసియప్ప పాల్గొన్నారు స్వామి వారి భజన అనంతరం 100 మంది నారాయణలకు కేసరి బాత్ ఉప్మా మరియు నీరు అందచేసారు అనంతరం నరసియప్ప మాట్లాడుతూ.. సత్య ధర్మ శాంతి అహింసలతో భక్తిని సేవను అనుసంధానం చేసి సమస్త మానవాళినీ తరింపచేయడానికి అవతరించిన సమకాలీన అవతారమే భగవాన్ సత్యసాయి అందుకే ఆయన నడయాడిన ప్రాంతం అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి ఇప్పుడు పుణ్యక్షేత్రమైంది సత్యసాయి బాబా తన కరుణ ప్రేమరసంతోనే ఎంతోమంది భక్తుల శారీరక మానసిక సమస్యలను రూపుమాపారు బాబా బోధనలు అద్వైత సిద్ధాంతానికి దగ్గరగా ఉంటాయి మానవులు అరిషడ్వర్గాలను జయించి ఉత్తములుగా ఉండాలని పరిశుద్ధ హృదయంతో జీవించాలని తమ ఉపన్యాసాల్లో బోధిస్తుండేవారు సత్యసాయి బాబా వారి బోధనలు సర్వ మత సమైక్యతను ప్రభోధిస్తాయి సత్యసాయి సంస్థ సమాచారం ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 180 దేశాలలో లెక్కకు మిక్కిలి సత్యసాయి కేంద్రాలున్నాయి సత్యసాయి బాబాను అనుసరించే వారి సంఖ్య కోట్ల సంఖ్యలోనే ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమప్ప గాయిత్రి రత్నమ్మ ఆదినారాయణ రెడ్డి శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం





తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాడిపత్రి– గుత్తి ప్రధాన రహదారిపై చుక్కలూరు గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురులో చరణ్ రాజ్ (30), లక్ష్మీరాం (8) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న చరణ్ రాజ్ భార్య మనిషా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు సమాచారం . విషయం తెలుసుకున్న తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదంలో యాడికి మండల వాసులుగా గుర్తించారు. కేసు నమోదు నిమిత్తం మృతులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు.వివరాల్లోకెళ్తే కేశఖండన కార్యక్రమం ముగించుకొని వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. మద్దలపల్లి నుంచి కేశఖండన కార్యక్రమం ముగించుకుని లక్ష్మీరామ్ తమ తల్లిదండ్రులతో కలిసి కారులో తాడిపత్రి పట్టణం వరకు వచ్చారు. అయితే తాడిపత్రిలో మేన మామ చరణ్ రాజ్ బైక్ పై మేనల్లుడు లక్ష్మీ రామ్ వెళ్తానని మారం చేయడంతో ఎక్కించుకొని వెళ్తున్న మార్గం మధ్యలో ప్రమాదం జరిగినట్లు బాలుని బంధువులు రోదించారు . తీవ్ర గాయాలతో మృతి చెందిన కొడుకును చూసి తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.